జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*



చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523



సంపుటి 4 సంచిక 6 | హైదరాబాద్, అక్టోబరు 24 శనివారం 2020 | 8 పేజీలు | వెల : 5.00


# బిహార్ త్యాగధనుల గడ్డ:మోదీ

పాట్నా,అక్టోబర్ 23, ప్రజాపాలన :ప్రధాని నరేంద్ర మోదీ బిహార్‌లో ఎన్నికల శంఖారావాన్ని పూరించారు. ఒకవేళ నితీశ్ నేతృత్వంలోని సర్కార్ త్వరగా స్పందించకపోతే... రాష్ట్రంలో కరోనా మరణాల సంఖ్య పెరిగిపోయేదని పేర్కొన్నారు. పరిస్థితి అంతా అల్లకల్లోలంగా అయ్యేదని అన్నారు. "నితీశ్ సర్కార్ త్వరగా స్పందిచకపోతే... మహమ్మారి చాలా మందిని పొట్టనబెట్టుకునేది. ఊహించడానికే వీలుండేది కాదు. అల్లకల్లోలంగా ఉండేది. కరోనాతో పోరాడాం. ఈ రోజు బిహార్‌లో ప్రజాస్వామ్య పండుగను జరుపుకుంటున్నాం." అని మోదీ తెలిపారు. ఎన్డీయే అధికారంలోకి రాక ముందు రాష్ట్రంలో అవినీతి, నేరాలు విపరీతంగా ఉండేవని పరోక్షంగా ఆర్జేడీపై విరుచుకుపడ్డారు. గతంలో పేదల కోసం ఉద్దేశించిన డబ్బుతో అవినీతి పనులు చేశారని, కానీ తాము మాత్రం ఆ డబ్బుతో కరోనా సమయంలో పేద కుటుంబాలకు ఉచిత ఆహారాన్ని అందించామని ఆయన గుర్తు చేశారు. దేశ రక్షణకు, భద్రతకు సంబంధించిన విషయంలో బిహార్ ప్రజలెప్పుడూ ముందుంటారని, గాల్వాన్ ఘర్షణను ఉదహరిస్తూ ఆయన పేర్కొన్నారు. "గాల్వాన్ సరిహద్దుల్లో తలెత్తిన ఘర్షణలో బిహార్‌కు చెందిన జవాన్లు దేశం కోసం అమరులయ్యారు. పుల్వామాలో కూడా. దేశం కోసం బిహార్ పౌరులు తమ ప్రాణాలనే ఇచ్చారు. వారికి నమస్కారం." అని మోదీ వ్యాఖ్యానించారు. మార్కెట్ యార్డులు, కనీస మద్దతు ధర అని ప్రతిపక్షాలు ఓ సాకుగా వాడుతున్నాయని, వారి అసలు లక్ష్యం దళారులను రక్షించడమేనని ఆరోపించారు. రైతుల అకౌంట్లలోకి నేరుగా డబ్బులు వేసే కార్యక్రమాన్ని తమ ప్రభుత్వం చేపడితే... విపక్షాలు లేనిపోని రాద్ధాంతాన్ని సృష్టించాయని ఆయన మండిపడ్డారు. రాఫెల్ విమానాల కొనుగోలు సమయంలో కూడా విపక్షాలు ఇదే ప్రచారాన్ని చేశాయని, ఇప్పటికీ దళారుల భాషే మాట్లాడుతున్నారని మోదీ తీవ్రంగా ధ్వజమెత్తారు. బిహార్‌ను ఆత్మనిర్భర భారత్ గా చేయాలంటే ఎన్డీయే గెలుపు అత్యావశ్యకమని, ఎన్డీయే అభ్యర్థుల గెలుపు కోసం చాలా మంది కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఆర్టికల్ 370 ని రద్దుకై దేశ ప్రజలందరూ ఎంతో ఆశతో ఎదురు చూశారని, కొందరు మాత్రం తాము అధికారంలోకి వస్తే దానిని పునరుద్ధరిస్తామని



వ్యాఖ్యానిస్తున్నారని మండిపడ్డారు. "ఆర్టికల్ 370 ని ఎన్డీయే ప్రభుత్వం రద్దు చేసింది. తాము అధికారంలోకి వస్తే తిరిగి పునరుద్ధరిస్తామని కొందరు పేర్కొంటున్నారు. ఈ వ్యాఖ్యలు చేసిన వారికి బిహార్ ప్రజలను ఓటు అడిగే దమ్ముందా? ఇది బిహార్ ప్రజలను అవమానించడం కాదా? దేశాన్ని రక్షించడానికి తమ బిడ్డలను దేశ రక్షణకై సరిహద్దుకు పంపిన భూమి ఇది." అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

## మోదీ అబద్ధాలే చెబుతారు:రాహుల్



పాట్నా,అక్టోబర్ 23, ప్రజాపాలన : ఎన్డీయే నుంచి ప్రధాని మోదీ... మహాఘట్ బంధన్ నుంచి రాహుల్ గాంధీ... వెరసి... ఒక్క రోజులోనే బిహార్ ఎన్నికల రంగం వేడెక్కింది. ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ, మహాఘట్ బంధన్ సీఎం అభ్యర్థి, ఆర్జేడీ యువ నేత కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాహుల్ కేంద్రం తీరుపై విరుచుకుపడ్డారు. గాల్వాన్ సరిహద్దుల్లో తలెత్తిన ఘర్షణలో బిహార్‌కు చెందిన జవాన్లు దేశం కోసం అమరులయ్యారు. పుల్వామాలో కూడా. దేశం కోసం బిహార్ పౌరులు తమ ప్రాణాలనే ఇచ్చారు. వారికి నమస్కారం." అంటూ ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలకు రాహుల్ కౌంటర్ ఇచ్చారు. భారత భూభాగంలోకి చైనా దళాలు చొచ్చుకురాలేదని ప్రధాని మోదీ జాతికి అబద్ధాలు చెప్పారని రాహుల్ మండిపడ్డారు.చైనా ఆర్మీ భారత భూభాగంలోకి చొరబడలేదని మోదీ వ్యాఖ్యానించి భారత సైన్యాన్ని అవమానపరిచారని విమర్శించారు. "చైనా జవాన్ల చొరబాటును వ్యతిరేకిస్తూ మన జవాన్లు ధీరోదాత్తంగా పోరాడారు. వారి ప్రాణాలను కూడా కోల్పోయారు. అయితే మన ప్రధాని మోదీ మాత్రం మన భారత భూభాగంలోకి మిగతా 2లో..

## త్రీ-ఐ తెలంగాణ మంత్రం:కేటీఆర్



హైదరాబాద్, అక్టోబర్ 23, ప్రజాపాలన :పబ్లిక్ అఫైర్స్ ఫోరమ్ ఆఫ్ ఇండియా(పీఏఎఫ్ఐ) ఆధ్వర్యంలో జరిగిన ప్లీనరీలో రాష్ట్ర ఐటీశాఖ మంత్రి కేటీఆర్ పాల్గొన్నారు. వర్చువల్ సదస్సులో కేటీఆర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం త్రీ-ఐ మంత్రంతో పనిచేస్తోందన్నారు. ఇన్నోవేషన్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఇంక్లూజివ్ గ్రోత్ లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. ఆవిష్కరణలకు, మౌళికసదుపాయాల కల్పనకు, సమగ్ర అభివృద్ధిపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టినట్లు మంత్రి కేటీఆర్ అన్నారు. మహమ్మారిని ఎదుర్కోవడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అద్భుతంగా పనిచేశాయన్నారు. కానీ ప్రస్తుతం యావత్ ప్రపంచం కొత్త ఆలోచనలు చేయాలన్నారు. రాష్ట్రాలకు కేంద్రం మరిన్ని అధికారాలివ్వాలని, ఆ సాధికారతతోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని ఆయన అన్నారు. రాష్ట్రాల సాధికారత అత్యంత కీలకమైందని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్రం ఇండియన్ యూనియన్‌లో యంగెస్ట్ స్టేట్ అని, తెలంగాణ రాష్ట్రానికి సీఎం కేసీఆర్ డిసైసివ్ లీడర్‌గా సారథ్య బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని, నమ్మకం, విశ్వాసంతో తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తోందని కేటీఆర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడి పెట్టేవారికి సెల్ఫ్ సర్టిఫికెట్ ఇస్తున్నామని, ఎటువంటి క్లియరెన్స్ లేకుండా వ్యాపారం చేసుకునే వీలు ఉందని మంత్రి చెప్పారు. టీఎస్ ఐపాస్‌తో పెద్ద సక్సెస్ సాధించినట్లు మంత్రి కేటీఆర్ వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 28 బిలియన్ డాలర్ల ఇన్వెస్ట్‌మెంట్ అట్రాక్ట్ చేశామన్నారు. దీంట్లో 23 శాతం ప్రస్తుతం ఉన్న పారిశ్రామికవేత్తల నుంచి వచ్చినట్లు ఆయన చెప్పారు. ఇది చాలా అరుదైన అంశమన్నారు. తెలంగాణ కేంద్రంగానే ప్రపంచంలోని టాప్ 5 టెకీ కంపెనీలు తమ కేంద్రాలను స్టార్ట్ చేసినట్లు చెప్పారు. ఆపిల్, గూగుల్, అమెజాన్, మైక్రోసాఫ్ట్ లాంటి సంస్థలకు తెలంగాణలో హెడ్‌క్వార్టర్స్ ఉన్నట్లు మంత్రి వెల్లడించారు. ఒక్క ఐటీ మాత్రమే కాదు, లైఫ్ సైన్సెస్‌లోనూ తెలంగాణ రాష్ట్రం ముందు ఉందన్నారు. దేశవ్యాప్తంగా 35 శాతం బల్క్ డ్రగ్స్ తెలంగాణలో ఉత్పత్తి జరుగుతున్నట్లు తెలిపారు. మిగతా 2లో..

## గ్రామాల్లోనే మక్కల కొనుగోలు

### క్వింటాల్ మక్కలకు మద్దతు ధర రూ. 1,850 : సీఎం కేసీఆర్



హైదరాబాద్,అక్టోబర్ 23, ప్రజాపాలన : వరి ధాన్యం కొనుగోలు కోసం గ్రామాల్లో ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర చెల్లించి, మక్కలు కొనుగోలు చేస్తామని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ప్రకటించారు. క్వింటాల్‌కు రూ.1,850 మద్దతు ధర చెల్లించి మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తామని, రైతులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు. మక్కలకు మద్దతు ధర వచ్చే అవకాశం లేదు కాబట్టి, వర్షాకాలంలో రైతులు మక్కలు సాగు చేయవద్దని ప్రభుత్వం కోరిందని, అయినప్పటికీ రైతులు మక్కల సాగు చేశారని ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. వద్దంటే మక్కలు సాగు చేశారని, వాస్తవానికి ప్రభుత్వానికి మక్కలు కొనుగోలు చేసే బాధ్యత లేదని సీఎం అన్నారు. అయినప్పటికీ రైతులు నష్టపోవద్దనే ఏకైక కారణంతో ప్రభుత్వం నష్టాన్ని భరించడానికి సిద్ధపడి మక్కలు కొనుగోలు చేయాలని నిర్ణయించినట్లు కేసీఆర్ వెల్లడించారు.

గతేడాది మక్కల కొనుగోలుకు రూ. 1,668 కోట్లు ఖర్చు

గత యాసంగిలో మార్క్ ఫెడ్ 9 లక్షల టన్నుల మక్కలను మార్క్ ఫెడ్ ద్వారా ప్రభుత్వం రైతుల నుంచి కొనుగోలు చేసింది. దీనికోసం రూ. 1668 కోట్లు ఖర్చు చేసింది. ఆ మక్కలకు బయట మార్కెట్లో ధర లేకపోవడం వల్ల వేలం వేయాల్సి వచ్చింది. దీనివల్ల కేవలం రూ. 823 కోట్ల రూపాయలు మాత్రమే వచ్చాయి. మార్క్ ఫెడ్ కు మొత్తంగా రూ. 845 కోట్ల నష్టం వచ్చింది. క్వింటాళుకు రూ.1,760 చొప్పున ధర చెల్లించి మార్క్ ఫెడ్ మక్కలను కొన్నది. సేకరణ, రవాణా తదితర ఖర్చులన్నీ కలిపి క్వింటాళుకు రెండు వేల రూపాయలు ఖర్చు అయింది. కానీ వేలంలో వచ్చింది క్వింటాళుకు కేవలం 1,150 రూపాయలు మాత్రమే. క్వింటాళుకు 850 రూపాయల నష్టం వచ్చింది. మక్కలకు దేశ వ్యాప్తంగా మార్కెట్ లేకపోవడం వల్ల తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వస్తున్నది అని సీఎం వివరించారు.

రైతులు నష్టపోతుంటే చూస్తూ ఉండలేం

ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకునే వర్షాకాలంలో మక్కలు సాగు చేయవద్దని ప్రభుత్వం రైతులను కోరింది. నిజామాబాద్, నిర్మల్, జగిత్యాల, మహబూబాబాద్ తదితర జిల్లాల్లో పసుపుకు అంతర పంటగా కొద్ది పాటి ఎకరాల్లో మక్కలు వేసుకోవాలని సూచించింది. మిగతా 2లో..

## త్వరలోనే 20 వేల పోలీసు నియామకాలు:హెూం మంత్రి



హైదరాబాద్, అక్టోబర్ 23, ప్రజాపాలన :తెలంగాణ రాష్ట్ర పోలీసు అకాడమీలో ఎస్ఐల పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమం శుక్రవారం ఉదయం జరిగింది. ఈ కార్యక్రమంలో హెూం మంత్రి మహమూద్ అలీ, డీజీపీ మహేందర్ రెడ్డితో పాటు పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. పోలీసు అకాడమీలో 12వ బ్యాచ్‌కు చెందిన 1,162 మంది ఎస్ఐలు శిక్షణ పూర్తి చేసుకున్నారు. శిక్షణలో అత్యుత్తమ ప్రతిభ చూపిన ఎస్ఐలకు హెూంమంత్రి, డీజీపీ పురస్కారాలు అందజేశారు. ఈ పాసింగ్ అవుట్ పరేడ్‌లో సివిల్‌కు చెందిన 661 ఎస్ఐలు, ఐటీ కమ్యూనికేషన్‌కు చెందిన 28 మంది ఎస్ఐలు, 448 మంది ఆర్ఎస్ఐలు, ఫింగర్ ప్రింట్‌కు చెందిన 25 ఏఎస్ఐలు ఉన్నారు. వీరిలో 256 మంది మహిళా ఎస్ఐలు ఉన్నారు. ఈ సందర్భంగా హెూం మంత్రి మహమూద్ అలీ మాట్లాడుతూ. పోలీసు అకాడమీ ద్వారా ఇప్పటి వరకు 1,25,848 మందికి శిక్షణ ఇచ్చామని తెలిపారు. 18,428 మంది ఎస్ఐలు, కానిస్టేబుల్స్ నియామకాలు జరిపామని చెప్పారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. తెలంగాణ పోలీసులకు దేశ వ్యాప్తంగా గుర్తింపు ఉందన్నారు. త్వరలోనే మరో 20 వేల పోలీసు నియామకాలు జరుపుతామని స్పష్టం చేశారు. కరోనా, భారీ వర్షాల్లోనూ పోలీసులు అందించిన సేవలు అమోఘమని కొనియాడారు. పేదలకు సేవలు చేయడం ద్వారా ప్రభుత్వానికి మంచి పేరు తేవాలన్నారు. పోలీసు స్టేషన్‌కు వచ్చే ప్రతి ఒక్కరికీ గౌరవం ఇవ్వాలన్నారు. నేర రహిత సమాజమే లక్ష్యం : డీజీపీ

అనంతరం డీజీపీ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ..







# లింగాల నాయకత్వంలో మధిర లో అభివృద్ధి పరుగులు

మధిర,( ప్రజాపాలన ) : మధిర నియోజకవర్గం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు నాయకత్వంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మధిర లో తాసిల్దార్ కార్యాలయం ఎదుట అంబేద్కర్ సెంటర్లో ఏర్పాటుచేసిన బయో టాయిలెట్స్ ను మంత్రి పువ్వాడ ప్రారంభించారు అదేవిధంగా ఎస్సీ కాలనీలో ఓపెన్ జిమ్ తో పాటు సుందరవదనంగా ఏర్పాటుచేసిన పార్కును మంత్రి పువ్వాడ ప్రారంభించారు. అనంతరం మార్కెట్ యార్డ్ నూతన కమిటీ చైర్మన్ గా ఎన్నికైన చిత్తారు నాగేశ్వరరావు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై నూతన పాలక మండలిని ప్రమాణస్వీకారం చేయించి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ అజయ్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన పాలకమండలి రైతులకు అండగా ఉండాలని రాజకీయాల కతీతంగా రైతు సంక్షేమానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ లింగాల కమల్ రాజు ఎంపీ నామా నాగేశ్వరరావు రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నల్లమల్ల వెంకటేశ్వర రావు ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ టిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి తాత మధు డి సి సి బి వైస్ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు టిఆర్ఎస్ ఉద్యమ నాయకులు బొమ్మెర రామ్మూర్తి మధిర మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత వైస్ చైర్ పర్సన్ శీలం విద్యల వెంకట్ రెడ్డి జిల్లా నాయకులు మొండితోక జయకర్ కరివేద వెంకటేశ్వరరావు కరివేద సుధాకర్ టిఆర్ఎస్ మండల అధ్యక్షులు రావురి శ్రీనివాస రావు పట్టణ అధ్యక్షులు దేవిశెట్టి రంగారావు కనుమూరి వెంకటేశ్వర్లు కొట్టారు రాఘవరావు మధిర సొసైటీ చైర్మన్ బిక్కీ ప్రసాద్, చావా వేణు కోన నరేందర్ రెడ్డి పల్లపోతు ప్రసాద్ వాల్మీకి పవన్ సయ్యద్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

మధిర నియోజకవర్గం జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు నాయకత్వంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం మధిర లో తాసిల్దార్ కార్యాలయం ఎదుట అంబేద్కర్ సెంటర్లో ఏర్పాటుచేసిన బయో టాయిలెట్స్ ను మంత్రి పువ్వాడ ప్రారంభించారు అదేవిధంగా ఎస్సీ కాలనీలో ఓపెన్ జిమ్ తో పాటు సుందరవదనంగా ఏర్పాటుచేసిన పార్కును మంత్రి పువ్వాడ ప్రారంభించారు. అనంతరం మార్కెట్ యార్డ్ నూతన కమిటీ చైర్మన్ గా ఎన్నికైన చిత్తారు నాగేశ్వరరావు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై నూతన పాలక మండలిని ప్రమాణస్వీకారం చేయించి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ అజయ్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన పాలకమండలి రైతులకు అండగా ఉండాలని రాజకీయాలక తీతంగా రైతు సంక్షేమానికి కృషి



చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ లింగాల కమల్ రాజు ఎంపీ నామా నాగేశ్వరరావు రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నల్లమల్ల వెంకటేశ్వర రావు ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ టిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి తాత మధు డి సి సి బి వైస్ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు టిఆర్ఎస్ ఉద్యమ నాయకులు బొమ్మెర రామ్మూర్తి మధిర మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత వైస్ చైర్ పర్సన్ శీలం విద్యల వెంకట్ రెడ్డి జిల్లా నాయకులు మొండితోక జయకర్ కరివేద వెంకటేశ్వరరావు కరివేద సుధాకర్ టిఆర్ఎస్ మండల అధ్యక్షులు రావురి శ్రీనివాస రావు పట్టణ అధ్యక్షులు దేవిశెట్టి రంగారావు కనుమూరి వెంకటేశ్వర్లు కొట్టారు రాఘవరావు మధిర సొసైటీ చైర్మన్ బిక్కీ ప్రసాద్, చావా వేణు కోన నరేందర్ రెడ్డి పల్లపోతు ప్రసాద్ వాల్మీకి పవన్ సయ్యద్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు

## బతుకమ్మ పండుగ సందర్భంగా శ్రమదానం

సారంగాపూర్, అక్టోబర్ 23 (ప్రజపాలన): సారంగాపూర్ మండలం రేచపల్లి గ్రామంలో సర్పంచ్ ఎద్మల జయలక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం రోజున రోడ్లను శ్రమదానంతో శుభ్రం చేశారు. బతుకమ్మ దసరా పండగ ఉత్సవాల్లో గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ విధులలో డ్రైనేజీ పిచ్చి మొక్కలను చెత్తను తోలగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ గ్రామస్తులు పాల్గొన్నారు.

## తెలంగాణలో యాదవ కార్పొరేషన్

**ప్రతి బడ్జెట్లో మూడు వేల కోట్లు ఏర్పాటు చేయాలి**
**యాదవ హక్కుల పోరాట సమితి**
**జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్**



వెల్గటూర్, అక్టోబర్ 23 (ప్రజాపాలన) : వెల్గటూర్ మండలం లోని రాజారాం పల్లె గ్రామంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్ మాట్లాడుతూ తెలంగాణలో యాదవులు 18 శాతం ఉన్నారని యాదవుల అభివృద్ధి కోసం వెంటనే యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేసి యాదవుల అభివృద్ధికి కృషి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ప్రత్యేకంగా యాదవుల కోసం ప్రతి బడ్జెట్ లో మూడువేల కోట్లు యాదవ సంక్షేమానికి కేటాయించాలని ఆయన డిమాండ్ చేసినారు. ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయకపోతే తే అన్ని జిల్లా కేంద్రాలలో పెద్ద ఎత్తున నిరసన దీక్షలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం మండల అధ్యక్షుడు అల్లే వెంకటేష్ యాదవ్, జాతీయ కార్యదర్శి కత్తెర్ల రాజు, నాయకులు ఎలుక భగవాన్ యాదవ్, జల్లెల్ల కనుకయ్య, మారమోని శ్రీశైలం, కుంచె ఐలయ్య, గంగుల లింగం, యోగేష్ యాదవ్, పిండి రాజు, జక్కుల తిరుపతి, ఏదుల గోపాల్, మ్యాకల ఓదెలు, జక్కుల రవి, మాచర్ల రమేష్, ముచ్చర్ల శంకర్, అల్లే తిరుపతి, మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు .

## మోదీ అబద్ధాలే చెబుతారు:రాహుల్

(మొదటి పేజీ తరువాయి)

చైనా దళాలు చొరబడలేదని వ్యాఖ్యానించారు. చైనా దళాలు మన భారత భూభాగంలోంచి ఎప్పుడు నిష్క్రమిస్తాయో ప్రధాని చెప్పాలి." అని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. కేంద్రం నూతన వ్యవసాయ చట్టాలను తెచ్చి రైతులపై దాడికి దిగిందని, వీటి ద్వారా బిహార్‌లోని మార్కెట్ యార్డులకు, కనీస మద్దతు ధర తీవ్రంగా దెబ్బతిందని ఆయన ఆరోపించారు. ఇప్పుడు దేశం మొత్తం ఆ చట్టాలను అమలు చేస్తున్నారని విమర్శించారు. గత ఎన్నికల్లో రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని ప్రధాని మోదీ హామీ ఇచ్చారని, కానీ ఒక్కరికి కూడా ఉద్యోగం లభించలేదని మండిపడ్డారు. ఈ విషయంలో మోదీ బిహారీలకు అబద్ధాలు చెబుతున్నారని, బిహారీలకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో చెప్పాలని ఆయన సవాల్ విసిరారు. మోదీ ఎక్కడికి వెళ్లినా అబద్ధాలే చెబుతారని విరుచుకుపడ్డారు. రైతులకు, జవాన్లకు, కార్మికులకు శిరస్సు వంచి నమస్కారాలు చేస్తున్నానంటూ బిహార్‌లో మోదీ ప్రకటిస్తారని, కానీ ఢిల్లీకి వెళ్లగానే అదానీ, అంబానీల కోసమే పని చేస్తారని రాహుల్ ఎద్దేవా చేశారు.

## రైతుల పక్షాన పోరాటం చేస్తే అరేస్టులా:ఎంపీపీ రమేష్

బీరుపూర్, అక్టోబర్ 23 (ప్రజపాలన): బీరుపూర్ మండల్ కాంగ్రెస్ నాయకులను ఎస్ఐ మనోహర్ రావు ఆధ్వర్యంలో పోలీసులు కాంగ్రెసు నాయకులను అరెస్టు చేశారు. బీరుపూర్ ఎంపీపీ మసర్తి రమేష్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లా రైతులకు మొక్కజొన్న మరియు సన్నరకం వడ్లకు మద్దతు ధర కోసం ధర్నా రాస్తారోకో కు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే రైతుల పక్షాన నిలబడి పోరాటం చేస్తే ముందస్తుగా పోలీసులు అరెస్టులు చేయడం ఏంటని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మేలు చేస్తున్నప్పుడు ఎందుకు అరెస్టు చేయడం అని ప్రశ్నించారు. అరెస్టు అయిన వారిలో జడ్పీటీసీ పాత పద్మ రమేష్ మండల వైస్ ప్రెసిడెంట్ బల్మూరి లక్ష్మణ్ రావు సింగిల్ విండో అధ్యక్షుడు



పోలుసాని నవీన్ రావ్ సర్పంచ్ గుడిసె శ్రీమతి జితేందర్ ఎంపీటీసీ అదేపు మల్లేశ్వరి తిరుపతి ఎంపీటీసీ రంగు లక్ష్మణ్ చేరుపూరి సుభాష్ ఏనుగు జోగారేడ్డి బాలుసాని మొండయ్య తోట శ్రీను తోట నారాయణ అఖిల్ అరెస్ట్ అయిన వారిలో ఉన్నారు.

## వరద బాధితులకు 10 వేలు ఆర్థిక సహాయం



మేడిపల్లి, అక్టోబర్ 23 (ప్రజాపాలన) : భారీ వర్షాలు మరియు వరదలతో కష్టాలు పడుతున్న ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రేషన్ కిట్లు మరియు 10వేల నగదును పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 3వ డివిజన్లో స్థానిక కార్పొరేటర్ బైటింటి శారద ఈశ్వర్ రెడ్డి తో కలిసి నగర మేయర్ జక్క వెంకట్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ జక్క వెంకటరెడ్డి డివిజన్లలో పర్యటించి, వరద బాధితులను ఆదుకుంటామని తెలిపారు.

## గ్రామాల్లోనే మక్కల కొనుగోలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ విజ్ఞప్తిని, వ్యవసాయాధికారుల సూచనలు పాటించకుండా కొంత మంది రైతులు మక్కలు సాగు చేశారు. మక్కలకు మద్దతు ధర రాదని తెలిసినా సాగు చేసి నష్టపోయే ప్రమాదం ఏర్పడింది. రైతు సంక్షేమం %--% వ్యవసాయాభివృద్ధి కోసం దేశంలో మరెక్కడా లేని విధంగా అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. రైతు సంక్షేమమే పరమావధిగా పనిచేస్తున్నది. రైతులను సంఘటిత శక్తిగా మలిచింది. రైతులను సమన్వయ పరిచి దేశంలోనే మొదటి సారిగా నిర్ణీత పంటల సాగు విధానం అమలు అవుతున్నది. ఎవరూ అడగక ముందే, ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతుల భూమలు వద్ద లక్ష కల్లాల నిర్మాణం చేపట్టింది. 2,600 రైతు వేదికలను నిర్మిస్తున్నది. ఇన్ని పనులు చేసిన ప్రభుత్వం రైతులు నష్టపోతుంటే చూస్తూ ఉండలేక మక్కలు కొనుగోలు చేయాలని నిర్ణయించింది అని ముఖ్యమంత్రి ప్రకటించారు.

## త్రీ-ఐ తెలంగాణ మంత్రం:కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

వ్యాక్సిన్ క్యాపిటల్ ఆఫ్ ద వరల్డ్ గా తెలంగాణ మారినట్లు మంత్రి కేటీఆర్ వెల్లడించారు. ప్రస్తుతం కరోనా మహమ్మారి నేపథ్యంలో ప్రపంచ వ్యాప్తంగా టీకాలపై అందరూ దృష్టి పెట్టారని, రాబోయే తరానికి చెందిన చిన్నారులు వ్యాక్సిన్ తీసుకుంటే, ఆ టీకాలు హైదరాబాద్‌కు చెంది ఉంటాయన్నారు. ఏరో స్పేస్, డిఫెన్స్ లాంటి రంగాల్లోనూ తెలంగాణ రాష్ట్రం విశేషంగా పెట్టుబడులు ఆకర్షిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. కేవలం పెట్టుబడులను ఆకర్షించడమే కాదు, ఏవైనా సమస్యలు వచ్చినా వాటిని తక్షణమే పరిష్కరిస్తున్నామని మంత్రి కేటీఆర్ అన్నారు. ఇన్వెస్ట్ ఇండియా తరహాలో ఇన్వెస్ట్ తెలంగాణ ప్రక్రియ కొనసాగుతోందని, ఇప్పుడు యూపీ, మహారాష్ట్ర, గుజరాత్, తెలంగాణ రాష్ట్రల మధ్య పోటీ కాదు, పెట్టుబడిదారుల ఆకర్షణ.. భారత్‌తో పాటు ఇతర దేశాల మధ్య ఉందన్న అభిప్రాయాన్ని మంత్రి కేటీఆర్ వినిపించారు.

## త్వరలోనే 20 వేల పోలీసు నియామకాలు:హోం మంత్రి

(మొదటి పేజీ తరువాయి)

నిజాయితీ, నిబద్ధతతో పని చేసి పోలీసు శాఖకు మంచి పేరు తేవాలన్నారు. విధి నిర్వహణలో సాంకేతికతను విరివిగా ఉపయోగించాలన్నారు. సీఎం కేసీఆర్ విజన్ మేరకు నేరరహిత సమాజాన్ని కల్పించాలని చెప్పారు. శాంతి భద్రతలు సక్రమంగా ఉంటేనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం అవుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో పోలీసు శాఖకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. పోలీసు శాఖకు పెద్ద ఎత్తున నిధులు, నియామకాలు జరిగాయన్నారు. పేదలకు న్యాయం లభించేలా చూడాల్సిన బాధ్యత పోలీసులదే అని తెలిపారు. సమాజంలో మార్పు పోలీసులతోనే సాధ్యమవుతుందన్నారు. ప్రభుత్వ పథకాల అమల్లోనూ పోలీసు శాఖ భాగస్వామ్యం కావాలని డీజీపీ మహేందర్ రెడ్డి సూచించారు.

# మాస్క్ వినియోగంలో మంచి చెడులు..



ప్రపంచం మొత్తాన్ని కరోనా వైరస్ అతలాకుతలం చేస్తున్నది. అటు ప్రభుత్వాలు ఎన్ని నియంత్రణ చర్యలు చేపట్టినప్పటికీ ఎక్కడ కరోనా వైరస్ కేసుల సంఖ్య తగ్గుముఖం పట్టడం లేదు. అదేవిధంగా ప్రజలు ఎన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ ఏదో ఒక విధంగా ఈ మహమ్మారి వైరస్ బారిన పడుతూనే ఉన్నారు. ప్రపంచం మొత్తం కరోనా వైరస్ నేపథ్యంలో కరోనా వైరస్ సోకకుండా ఉండేందుకు ముందు జాగ్రత్త చర్యలో భాగంగా మాస్క్ ధరించడం, భౌతిక దూరం పాటించడం, శానిటైజర్ వాడటం తప్పనిసరిగా మారింది. ముఖ్యంగా ఎక్కడికి వెళ్ళినా ఏం చేసినా తప్పని సరిగా మాస్కులు వాడాలని ప్రభుత్వం, అధికారులు సూచిస్తున్నారు. ప్రజల్లో కూడా అవగాహన పెరిగింది. రోజురోజుకు మాస్కులు వాడుతున్న వారి సంఖ్య ఎక్కువవుతోంది. అయితే ప్రస్తుతం రోజురోజుకు మాస్కుల వాడకం ఎక్కువ అవుతున్న తరుణంలో మార్కెట్లోకి కూడా ఎన్నో వినూత్నమైన మాస్కులు వస్తూ ఉన్నాయి. కరోనా నేపథ్యంలో ఫేస్ మాస్కు లకు డిమాండ్ ఒక్కసారిగా పెరిగిపోయింది. కరోనా వైరస్ రక్షణ కోసం తప్పనిసరిగా అందరూ ఎక్కువ సేపు మాస్కులు వాడుతున్నారు. ఇలాంటి పరిణామాల నేపథ్యంలో కరోనా వైరస్ నుంచి మాస్కులు రక్షణ కల్పించడం సంగతి పక్కనబెడితే, మాస్కులు ఎక్కువగా వాడటం వల్ల ఆరోగ్య సమస్యలు వచ్చి పడుతున్నాయని ఇటీవలి కాలంలో వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఏ రోజుకు ఆ రోజు వాడి పారేసే క్లినికల్, ప్లాస్టిక్ మాస్కులతో ప్రమాదం పొంచి ఉందని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇలా మాస్కులను ఎక్కువగా వాడడం ద్వారా ప్రతి ఏటా లక్షల టన్నుల వ్యర్థాలు తయారవుతాయట. అంతేకాకుండా మాస్కులలో ఉన్నటువంటి వైరస్ మట్టి, నీటిలోకి కలిస్తే మానవాళి మనుగడకే ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. వీటికి బదులుగా ముక్కు నోటిని కవర్ చేసే గుడ్డ మాస్కులను వాడటం ఎంతో మంచిదని సూచిస్తున్నారు. మనదేశంలో కరోనా మహమ్మారి విజృంభణ కొనసాగుతూనే ఉంది. ఇప్పట్లో వైరస్ ఉధృతి ఆగేలా కనిపించడం లేదు. కరోనా మహమ్మారి సోకకుండా ఉండటానికి ప్రస్తుత పరిస్థితుల్లో మాస్క్ ధరించడం, భౌతిక దూరం పాటించడం, శానిటైజర్ల వినియోగం మినహా మరో మార్గం కనిపించడం లేదు. అయితే తాజాగా శాస్త్రవేత్తలు చేసిన పరిశోధనల్లో మాస్కుల గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. మాస్క్ వాడినా కరోనా సోకే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. జపాన్ కు చెందిన శాస్త్రవేత్తలు మాస్కుల గురించి షాకింగ్ విషయాలను వెల్లడించారు. మాస్కులు కరోనా వైరస్ ను అడ్డుకోగలవని అయితే పూర్తిస్థాయిలో మాత్రం సాధ్యం కాదని వెల్లడించారు. టోక్యో యూనివర్సిటీ శాస్త్రవేత్తలు మనుషుల తలలను పోలిన బొమ్మలను ఉంచి వాటికి ఎదురుగా వైరస్ వచ్చేలా ఏర్పాట్లు చేశారు. ఈ పరిశీలన ద్వారా కాటన్ మాస్క్ కేవలం నలభై శాతం మాత్రమే వైరస్ ను అడ్డుకుంటుందని తేల్చారు. కాటన్ మాస్కులతో పోలిస్తే ఎన్ 95 మాస్కులు ప్రభావవంతంగా పని చేస్తున్నాయని, ఎన్ 95 మాస్కులు 90 శాతం వరకు కరోనా వైరస్ ను సమర్థవంతంగా అడ్డుకోగలుగుతున్నాయని చెబుతున్నారు. మాస్కులు పెట్టుకున్నా వైరస్ సోకదనే గ్యారంటీ లేదని సాధారణ మాస్కులతో పోలిస్తే ఎన్ 95 మాస్కులు ధరించడం ఉత్తమమని వెల్లడిస్తున్నారు. మరోవైపు కరోనా మహమ్మారి గురించి వెలుగులోకి వస్తున్న కొత్త వార్తలు ప్రజలను మరింత భయాందోళనకు గురి చేస్తున్నాయి. ఇదిలా ఉంటే కొందరు శాస్త్రవేత్తలు మాత్రం మరో రెండేళ్ల వరకు కరోనా వ్యాక్సిన్ రాదంటూ ప్రజలను భయాందోళనకు గురి చేస్తుండటం గమనించవచ్చు. కరోనా మహమ్మారి నుంచి రక్షణ కోసం ఉపయోగిస్తున్న మాస్కుల వల్ల మరో అతిపెద్ద ముప్పు పొంచి ఉంది. వైరస్ నుంచి రక్షణ పొందేందుకు అందరూ మాస్కులు ఉపయోగిస్తున్నారు. అయితే, వీటిలో ఎక్కువ మంది యూజ్ అండ్ త్రో మాస్కులే ఉంటున్నాయి. ఇలా ఏ రోజుకు ఆ రోజు వాడి పారేసే మాస్కుల వల్ల మరింత ముప్పు పొంచి ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. బ్రిటన్‌లో ప్లాస్టిక్ మాస్కుల వినియోగం మరింత ఎక్కువగా ఉంది. అక్కడి ప్రజలు రోజుకో మాస్కు చొప్పున ఉపయోగిస్తే ఏడాదికి 66 వేల టన్నుల కలుషిత వ్యర్థాలు, 57 వేల టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోతాయని అంచనా వేస్తున్నారు. వైరస్ అంటుకున్న మాస్కులు మట్టిలో కూరుకుపోవడం, జలాల్లో కలవడం వల్ల అది మరింత ప్రమాదంగా పరిణమించే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. నిజానికి ప్లాస్టిక్‌కు వ్యతిరేకంగా ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాలు పోరాడుతున్నాయి. కానీ, ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాల్లో ప్లాస్టిక్ మాస్కులు, గ్లౌజులను వాడుతున్నారు. కాబట్టి ఇది మరో విపత్తుకు దారితీయవచ్చు. కనుక అప్రమత్తం కావాల్సిన అవసరం ఉంది, భూమిలో కలిసిపోయే మాస్కులను తయారుచేయాలని నిపుణులు చెబుతున్నారు. అలాగే, మళ్లీ మళ్లీ ఉపయోగించగలిగే మాస్కులను వినియోగించడం ద్వారా కూడా ఈ ముప్పు నుంచి కొంతమేరకు బయట పడవచ్చు. ప్రపంచవ్యాప్తంగా అత్యధికంగా మాస్కులను తయారుచేస్తున్న దేశం చైనా. ఈ ఏడాది ఫిబ్రవరి నాటికి అక్కడి కంపెనీలు రోజుకు 11.60 కోట్ల యూనిట్ల మాస్కులు ఉత్పత్తి చేసేవి. ఇప్పుడు వాటి సామర్థ్యం మరింత పెరిగింది. ప్రస్తుతం మూడు రకాల మాస్కులు అందుబాటులో ఉన్నాయి. అవి గుడ్డతో చేసినవి, సర్జికల్, ఎన్-95 మాస్కులు. వీటిలో ఎన్ 95 మాస్కులు అన్నింటికంటే శ్రేయస్కరం. ఇవి గాలి ద్వారా వచ్చే వైరస్‌లను నియంత్రించగలవు. వీటిలో ప్లాస్టిక్ వినియోగం ఎక్కువగా ఉంటుంది. ఇక, క్లినికల్ మాస్కుల ఉపయోగం కూడా అంతంత మాత్రమే. ఈ రెండింటిని ఎప్పటికప్పుడు పారేయాల్సి ఉంటుంది.

**- వాసిలి సురేష్**
**9494615360**

# ప్రతి ఆసుపత్రి కాలుష్య నియంత్రణ బోర్డు నుండి అనుమతి తీసుకోవాలి

## జిల్లా అదనపు కలెక్టర్ ఇలా త్రిపారి




మంచిర్యాల జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 23, ప్రజాపాలన : జిల్లాలోని ప్రతి ఆసుపత్రి యాజమాన్యం నిజామాబాద్ కాలుష్య నియంత్రణ బోర్డు నుండి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ ఇలా త్రిపారి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి నీరజ, నిజామాబాద్ కాలుష్య నియంత్రణ మండలి ఈ.ఈ. భిక్షపతితో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రుల నుండి వచ్చే మెడికల్ బయో వ్యర్థాలను భూస్థాపితం చేయాలని, ఈ వివరాలను ఇన్ సినేటర్ వెంకట రమణకు తప్పనిసరిగా చేయాలని, బయో మెడికల్ వ్యర్థాల డిస్పోజ్ పై సిబ్బందికి తగిన శిక్షణ ఇవ్వాలని, ఈ వివరాలను ఇన్‌సినరేటర్ వెంకట రమణకు తెలియజేయాలని, మెడికల్ వ్యర్థాలను భూస్థాపితం చేసేందుకు గాను ఇన్సినేట్తో తగిన ఒప్పందం చేసుకోవాలని తెలిపారు. ఆసుపత్రుల యాజమాన్యాలు నిజామాబాద్ కాలుష్య నియంత్రణ మండలి నుండి తప్పనిసరిగా అవసరమైన అనుమతులు పొంది ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి ఫయాజ్, నిజామాబాద్ కాలుష్య నియంత్రణ మండలి శాస్త్రవేత్త తిరుపతి, జిల్లాలోని వివిధ ఆసుపత్రుల వైద్యులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నష్ట పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి:బిజెపి




సారంగాపూర్, అక్టోబర్ 23 (ప్రజపాలన): సారంగాపూర్ మండలంలో అకాల వర్షాల వల్ల పంట నష్ట పోయిన ప్రాంతాల్లో అధికారులు పర్యటించి పంట నష్టం అంచనా వేసి పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 25 వేలు నష్ట పరిహారం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ జిల్లా అభివృద్ధి మరియు సమన్వయ కమిటీ సభ్యుడు ఎండబెట్ల వరుణ్ కుమార్ ఆధ్వర్యంలో సారంగాపూర్ మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపి తహసిల్దార్ తిరుమల్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బద్దెల గంగరాజం సమల్ల ప్రసాద్ పడిగెల రవి మోదిగం మధు గొల్లపెల్లి తిరుపతి గుండారపు రాజేష్ కంచర్ల శివ రేంటం జగదీశ్ దీటి వెంకటేష్ మానుకా శేఖర్ తోడేటి నరేష్ పాల్గొన్నారు.

## మృతుడు ఆనందరావు కుటుంబాన్ని పరామర్శించిన పొనుగోటి శ్రీనివాసరావు



వెల్గటూర్, అక్టోబర్ 23 (ప్రజాపాలన) : వెల్గటూర్ మండలంలోని పాతగూడూర్ గ్రామానికి చెందిన పొనుగోటి ఆనందరావు గత కొంతకాలం అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందారు. నేపథ్యంలో ఆనందరావు కుటుంబాన్ని వెల్గటూర్ మండల పరిషత్ మాజీ అధ్యక్షులు తెరాస రాష్ట్ర నాయకులు పొనుగోటి శ్రీనివాసరావు పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీలువెంబడి చుక్క శంకర్రావు, మాజీ సర్పంచ్ కొంగల చంద్రారెడ్డి డి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు గేల్లు శేఖర్ ఆర్, రామ్ కోటయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతి బింబం బతుకమ్మ

### చింతల్ డివిజన్ టీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు బాల్‌రెడ్డి



కుత్బుల్లాపూర్, (ప్రజాపాలన) : తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతి బింబం బతుకమ్మ పండుగని చింతల్ డివిజన్ టీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు బాల్‌రెడ్డి అన్నారు. బతుకమ్మ పండుగను పురస్కరించుకుని ఆయన మాట్లాడుతూ మహిళలకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పూలను పూజించే పండుగ వేడుకలలో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలన్నారు.

## ప్రైవేటు ఆపరేటర్లు లబ్ది

హైద్రాబాద్, అక్టోబరు 23,పిట్టపోరు.. పిట్టపోరు.. పిల్లి తీర్చినట్టుంది తెలుగు రాష్ట్రాల ఆర్టీసీ పరిస్థితి. కరోనా, లాక్‌డౌన్ తర్వాత.. అంతర్రాష్ట్ర బస్సు సేవల పునరుద్ధరణపై చర్చలు కొలిక్కి రాకపోవడంతో ప్రైవేటు ఆపరేటర్లు లబ్ధి పొందుతున్నారు. నిజానికి కిలోమీటర్ల ప్రాతిపదిక, సమాన సర్వీసులు అన్న అంశాలతో రెండు ఆర్టీసీలూ నష్టాల ఊబిలోకి కూరుకుపోతున్నాయి. ఈ మాట స్వయంగా ఆర్టీసీ వర్గాలే చెబుతున్నాయి. ఇక చర్చలు అసంపూర్తిగా ముగుస్తుండడంతో.. ప్రైవేటు బస్సు ఆపరేటర్లకు ఊతమిచ్చేలా.. ప్రయాణికులకు ఇబ్బంది కలిగేలా చేస్తున్నాయి.లాక్‌డౌన్ అన్‌లాక్‌తో దాదాపుగా పూర్తిస్థాయి సడలింపులు వచ్చినప్పటికీ అంతర్రాష్ట్ర, దూర ప్రయాణాలు ప్రజలకు భారంగా మారుతున్నాయి. రైళ్లు అరకొరగా తిరుగుతుండటం, తెలుగు రాష్ట్రాల మధ్య ఆర్టీసీ సర్వీసులు ప్రారంభం కాకపోవడంతో.. ఇదే అదనుగా ప్రైవేటు వాహన యజమానులు ఇష్టారాజ్యంగా ఛార్జీలు వసూలు చేస్తున్నారు. దీంతో తప్పనిసరై ప్రయాణాలు చేస్తున్నవారి జేబులకి చిల్లు పడుతోంది.దక్షిణ మధ్య రైల్వే ప్రత్యేక రైళ్లు నడిపిస్తున్నప్పటికీ అవి తక్కువగా ఉన్నాయి. ఉన్నవాటిలో ఎక్కువ ఢిల్లీ, ఒడిశా, బెంగాల్, బిహార్‌వైపే ఉన్నాయి. దీంతో హైదరాబాద్ నుంచి విజయవాడ, విశాఖపట్నం వైపు వెళ్లేవారికి రోడ్డుమార్గం తప్పడం లేదు. ప్రైవేటు బస్సులు రాత్రి తిరుగుతుండగా.. పగలు ప్రయాణం చేయాల్సిన వాళ్లు చిన్న, పెద్ద ప్రైవేటు కార్లను ఆశ్రయిస్తున్నారు.

## బెస్ట్ అవైలబుల్ పాఠశాలలో...

# ప్రవేశానికి డ్రా పద్ధతిన ఎంపిక

### జిల్లా కలెక్టర్ భారతి హెూళ్ళికేరి



మంచిర్యాల జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 23, ప్రజాపాలన: జిల్లాలోని బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో 1, 5 తరగతులలో ప్రవేశానికి విద్యార్థుల ఎంపిక కోసం డ్రా పద్దతి నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ భారతి హెూళ్ళికేరి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో డ్రా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 1వ తరగతిలో 35 సీట్లు ఉండగా 40 దరఖాస్తులు వచ్చాయని వాటిలో 35 మందిని ఎంపిక చేయడం జరిగిందని, 5వ తరగతిలో 34 సీట్లు ఉండగా 32 దరఖాస్తులు వచ్చాయని వాటిలో 32 మందిని ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. బెస్ట్ అవైలబుల్ పాఠశాలలు మందమర్రిలోని మదర్ థెరిస్సా, మంచిర్యాలలోని బ్రిలియంట్ రివిలేషన్, ట్రినిటీ పాఠశాలలు ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, ఉప సంచాలకులు రవీందర్, ఎ.ఎన్.డబ్ల్యు.ఓ రవీందర్, సీనియర్ అసిస్టెంట్ రమేష్, ఎన్.జి.ఓ.న్ మాధవన్, జిల్లా కోఆర్డినేటర్ బాలభాస్కర్ నంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జలకాలుష్యం



ఖమ్మం, అక్టోబరు 23 :అపార నీటి వనరులున్న జిల్లాగా పేరున్న ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జలకాలుష్యం పెరుగుతోంది. భూగర్భజలాల కాలుష్యం పై ఇప్పటికైనా దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. కంపెనీల నుంచి వచ్చే సెస్, మినరల్ ఫండ్ నిధులతో భూగర్భజలాలు కలుషితం కాకుండా అవసరమైన శుద్ధి ప్లాంట్లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. లేకపోతే భవిష్యత్ లో జిల్లా ప్రజలు పలు వ్యాధుల బారినపడే ప్రమాదముందని హెచ్చరిస్తున్నారు. పర్యావరణవేత్తలు ప్రధానంగా పరిశ్రమల పరిసర ప్రాంతాల్లో సమస్య తీవ్రంగా ఉంది. ఇటీవల భూగర్భజల శాఖ అధికారుల పరిశీలనలో ఈ విషయం వెల్లడైంది. ఇప్పటినుంచే దిద్దుబాటు చర్యలు ప్రారంభించకపోతే భవిష్యత్తులో తీవ్ర నష్టాలు తప్పవు. పారిశ్రామిక ప్రాంతమైన భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో భూగర్భ జలాలు విషపూరితంగా మారుతున్నాయి. ఇటీవల హెచ్‌ఆర్ సీ ఆదేశాలతో భూగర్భ జలాలపై ఆ శాఖ జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో పరిశీలన చేసింది. ఈ సందర్భంగా విస్మయం కలిగించే అంశాలు వెల్లడయ్యాయి. జిల్లాలోని కొత్తగూడెం, పాల్వంచ, సారపాక, మణుగూరు ప్రాంతాల్లో భూగర్భ జల కాలుష్యం ఎక్కువగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఇప్పటివరకు జిల్లా ప్రజలు వాయు కాలుష్యంతోనే ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారు. ఇప్పుడు జలం కాలుష్యంతో మరో ముప్పు ప్రజల ముంగిటకు వచ్చింది. జిల్లాలో ఫ్లోరైడ్ చాపకింద నీరులా విస్తరిస్తోంది . సాధారణంగా బావులు, చేతి పంపుల నీరు సురక్షితమైనదని అధికారులు పేర్కొంటుంటారు. భూమి లోపల నుంచి ఉబికి వస్తున్న నీరు శుభ్రమైనదిగా ప్రజలు భావిస్తారు. కానీ భూగర్భ జలాలే విషంగా మారుతుండడం ఆందోళన కలిగిస్తోంది. నైట్రైట్స్, రెసిడ్యూస్ సోడియం కార్బొనేట్ శాతం నిర్దేశించిన దానికన్నా ఎక్కువగా నమోదవుతోంది. మండలంలో సుదిమళ్ల, కొమరారం, నారాయణపురం, పాల్వంచ మండలంలో యానంబైలు, అశ్వారావ్ పేట మండలంలో గుమ్మడివల్లి, అశ్వాపురం, కొత్తగూడెం మండలంలో బంగారుచెలక, దుమ్ముగూడెం మండలంలో నర్సాపురం, కరకగూడెం మండలంలో కలవల నాగారాం , చర్ల, చంద్రుగొండ మండలంలో గుంపెన, జూలూరుపాడు మండలంలో గుండెపుడి, గుండాల, బూర్గంపాడు మండలంలో మోరంపల్లి బంజర తదితర ప్రాంతాల్లో ఫ్లోరైడ్ శాతం ఎక్కువగాఉన్నట్లు అధికారులు గుర్తించారుజిల్లాలోని 103 గ్రామాల్లో పరిశీలిం చగా 17 ప్రాంతాల్లో ఫ్లోరైడ్ శాతం ఎక్కువగా ఉందని తేలింది.సాధారణంగా ఉండే దానికన్నా 1.52 నుంచి 4.60 పీపీఎం ఎక్కువగా ఉంది. ఫ్లోరైడ్ వల్ల ఫ్లోరోసిస్,దంత సమస్యలు, ఎముకలు గుల్లబారడం వంటివి ఎక్కువగా జరిగే అవకాశాలున్నాయి. నీటిలో నైట్రైట్స్ శాతం45 పీపీఎం/లీటర్ గా ఉండాలి. కానీ జిల్లాలో పలు ప్రాంతాల్లో 500 నమోదైంది. జిల్లాలోని రావికంపాడు ప్రాంతంలో నైట్రైట్స్? శాతం 609 పీపీఎం/లీగా నమోదైంది.ప్రధానంగా కొత్తగూడెం, మణుగూరు, పాల్వంచ, సారపాక ప్రాంతాల్లో నైట్రైట్స్?శాతం 400 నుంచి6 0 0 పీపీఎం/లీ, కొత్తగూడెం నియోజకవర్గంలోని సర్వారంలో 233 పీపీఎం నమోదు కావడంఆందోళన కలిగిస్తోంది. జూలూరుపాడు, కొత్తగూడెం, ఇల్లెందు, పాల్వం చ మండలాల్లో 100నుంచి 576 పీపీఎంగా ఉంది. నైట్రైట్స్ ఎక్కువగా ఉండడం వల్ల శరీరంలో ఆక్సిజన్ సరఫరా సామర్థ్యం తగ్గుతుందని, దీంతో చిన్నపిల్లలకు ప్రధానంగా ఇబ్బంది కలుగుతుందని వైద్యులు పేర్కొంటున్నారు. మరోవైపు రెసిడ్యూస్ సోడి యం కార్బొనేట్ ఎక్కువగా ఉంది. రెసిడ్యూస్ సోడియం కార్బొనేట్ ఎక్కువగా ఉండడం వల్ల భూముల్లో సారం తగ్గుతుంది. క్షార ధర్మాలు పెరుగుతాయి. పంటలకు ఇబ్బంది కలుగుతుంది. రెసిడ్యూస్ సోడియం కార్బొనేట్ సాధారణంగా 1.25 ఎంఈక్యూ/లీగా ఉండాలి. అశ్వాపురంలో అత్యధికంగా 9.87ఎంఈక్యూ/లీ, సారపాక 6.57, అశ్వారావ్ పేట 5.56, టేకులపల్లి5.78, మణుగూరు ప్రాంతాల్లో 3.98 ఎంఈక్యూ/లీగా నమోదయ్యాయి.

## వరద బాధితులకు రేషన్ కిట్లు 10వేల నగదు పంపిణీ



మేడిపల్లి, అక్టోబర్ 23 (ప్రజాపాలన) : భారీ వర్షాలు మరియు వరదలతో కష్టాలు పడుతున్న ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రేషన్ కిట్లు మరియు 10వేల నగదును పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 8వ డివిజన్లో స్థానిక కార్పొరేటర్ లేతాకుల మాధవి రఘుపతి రెడ్డి లతో కలిసి మేయర్ జక్క వెంకట్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ వరద బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. అనంతరం డివిజన్లో పర్యటించి, బాధితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

### అమ్మవారిని మొక్కుకున్న మున్సిపల్ చైర్ పర్సన్ శ్రావణి



జగిత్యాల, అక్టోబర్ 23 (ప్రజపాలన): జగిత్యాల పట్టణ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని మున్సిపల్ చైర్ పర్సన్ భోగ శ్రావణి ప్రవీణ్ వేడుకున్నారు. శుక్రవారం పట్టణంలోని మార్కండేయ ఆలయంలో అమ్మవారిని చైర్ పర్సన్ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రావణి మాట్లాడుతూ కరోనా విపత్కర పరిస్థితుల్లో ప్రజలు పండుగలకు దూరంగా ఉంటూ జాగ్రత్తలు పాటిస్తూ వస్తున్నారని దుర్గా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాతను భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో నియమ నిష్ఠలతో కొలుస్తుండడంతో కరోనా మహమ్మారి త్వరలోనే అంతమై ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని ఆమె కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అడువాల జ్యోతి లక్ష్మణ్ క్యాదాసు నవీన్ భోగ వెంకటేశ్వర్లు మార్కండేయ ఆలయ కమిటీ సభ్యులు నవదుర్గ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్ ఆర్ శంకరన్ 86 వ జయంతి వేడుకలు

### కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (ప్రజాపాలన): ఎస్ ఆర్ శంకరన్ 86 వ జయంతి వేడుకలను శుక్రవారం జిల్లాలోని వాంకిడి మండలంలో గల ఖిరిడి గ్రామంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్, శంకరన్ 86 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఆర్ శంకరన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా దినకర్ మాట్లాడుతూ శంకరన్ నిస్వార్థ సేవకుడు, ఎంతో మందికి స్ఫూర్తి దాత, సంక్షేమ హాస్టళ్ళు, ఏర్పాటుచేసిన గొప్ప మహనీయుడని, ప్రజల జె ఏ ఎస్ అధికారి శంకరన్ అని కొనియాడారు. అగ్ర కులం లో పుట్టి అట్టడుగు పేదలకు జీవితాన్ని దార పోసి పిల్లలు ఉంటే స్వార్థం పెరుగుతుందని, పిల్లలను కూడా అనకుండా అనేక మంది పేద బలహీన వర్గాలకు చెందినవారిని తన పిల్లలుగా భావించి అనేక సంక్షేమ పథకాలు, సంక్షేమ హాస్టళ్లను, స్థాపించారని అన్నారు. ఆయన అడుగు జాడలలో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు దుర్గం బుద్దాజి, శ్రీకాంత్, నిఖిల్, గులాబ్, మల్లు, అనిల్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.



రిపోర్టర్స్ కావలెను
చానల్ (అంబేడ్కర్ టీవీ) మరియు
Sneha TV చానల్ ల లో పనిచేయుటకు,
తెలంగాణా మరియు ఆంధ్రప్రదేశ్ జిల్లాల
వారిగా అనుభవజ్ఞులైన, అర్హులైన అభ్యర్థులు
నెలసరి వేతనంపై పనిచేయుటకు సిద్ధమైన వారు
సంప్రదించవలసిన నంబర్లు : మాస్టర్ కీ టీవీ చానల్,
డైరెక్టర్ : 63000 15804,
HR-88866 99256

# ప్రజాపాలన

సంపాదకీయం

**శనివారం 24, అక్టోబరు 2020**


# బిహార్‌లో బీజేపీ డబుల్ గేమ్

నరేంద్ర మోదీ ఎంత శక్తిమంతుడు అయినప్పటికీ బిహార్ ఆయన నాయకత్వ సామర్థ్యాలకు పరిమితులను విధిస్తోంది. కులాల అంక గణితం ముందు మోదీ ఆకర్షణ శక్తి నిలవదని స్పష్టంగా రుజువయింది. 2015 అసెంబ్లీ ఎన్నికలలో లాలూప్రసాద్ యాదవ్, నితీశ్ కుమార్, కాంగ్రెస్ పార్టీలతో కూడిన మహాఘట్‌బంధన్ ఘన విజయమే అందుకు నిదర్శనం. తత్కారణంగానే, నితీశ్‌కు ఇప్పుడు ప్రజామద్దతు ఎంతగా తగ్గినప్పటికీ ఆయన్ని తమ పక్షాన నిలుపుకోవడం బీజేపీకి అనివార్యమయింది. బిహార్ విలక్షణత ఏమిటి? ఆర్య చాణక్యుని కార్య క్షేత్రమది. అపర చాణక్యులకు ఇప్పుడు అక్కడ కొదవ లేదు. నాటి చాణక్యుడు మౌర్య సామ్రాజ్యాన్ని నిర్మిస్తే నేటి చాణక్యులు సమతా సమాజాన్ని నిర్మిస్తామంటున్నారు అధికారాన్ని అప్పగిస్తే! ఆ అధికారం కోసం జరుగుతున్న తాజా పోరాటం చరిత్ర గమనాన్ని మలుపు తిప్పనున్నది. బిహార్ పన్నెండు నెలలుగా ఒక విపత్తు తరువాత మరొక విపత్తులో నలిగిపోతోంది. వలసలు, వరదలు, దిగజారిన ఆర్థికం, ప్రకృతి వైపరీత్యాలు... కరోనా ఆపత్కాలంలో ఇలా వరుసగా ఆపదలనెదుర్కొన్న రాష్ట్రం మరొకటి లేదనడం సత్యదూరం కాదు. మరి ప్రస్తుత శాసనసభా ఎన్నికల్లో నిరుద్యోగ సమస్య జయాపజయాల నిర్ణాయక అంశం కాబోతుందని ఒక సర్వేలో వెల్లడి కావడంలో ఆశ్చర్యమేముంది? రాష్ట్ర యువత నిరుద్యోగిత గణాంకాలు దేశంలోనే అత్యధిక స్థాయిలో ఉన్నాయి. నెలల తరబడి లాక్‌డౌన్ ఇక్కట్ల అనంతరం అసెంబ్లీ ఎన్నికలు రావడం బిహారీలకు ఒక ఉపశమనంగా ఉంది. అందునా వారికి తమ రాజకీయాల పట్ల అమితమైన అనురక్తి. అయినప్పటికీ బిహార్ ఎన్నికల విలక్షణత, విద్యుదావేశం ప్రస్తుత ఎన్నికల్లో కానరావడం లేదు. కొవిడ్ ఆంక్షలు కారణమా? కావచ్చు కానీ బిహార్ –2020 ఒక శకాంతానికి సంకేతం. 1990లో మండల్ భావజాలంతో ప్రభవించిన చైతన్యశీల రాజకీయాల శకమది. మరి ఈ యుగసంధిలో రాజకీయ ఉత్సాహం వెల్లివిరుస్తుందా? కాలంలో సరిగ్గా మూడు దశాబ్దాల వెనక్కు వెళదాం. 1990లో బిహార్ రాజకీయాలలో ఒక పెనుమార్పు సంభవించింది. లాలూ ప్రసాద్ యాదవ్ తొలిసారి ముఖ్యమంత్రి అయిన సంవత్సరమది. ఆయన కేవలం మరొక ప్రజాకర్షక నాయకుడు మాత్రమే కాదు. ఒక వెనుకబడిన కులం రాజకీయ సాధికారితకు ఉజ్వల ప్రతీక లాలూ. బిహార్‌లో అప్పటి వరకు ప్రబలంగా ఉన్న రాజకీయ సమీకరణాలను ఆయన పూర్తిగా మార్చివేశారు. 1990 అక్టోబర్‌లో లాల్ కృష్ణ ఆడ్వాణీ అయోధ్య రథయాత్ర బిహార్‌లో సాగుతుండగా లాలూ ప్రసాద్ ఆయన్ని అరెస్ట్ చేయించి జైలుకు పంపారు. లాలూ చేపట్టిన ఈ సాహసోపేత చర్య ఆయన రాజకీయాల పరిధిని మరింత విశాలం చేసింది. కొత్త ప్రాధాన్యాన్ని సంతరింప చేసింది. 'కమండల్' పై మండల్ అస్త్రాన్ని లాలూ విజయవంతంగా సంధించిన ఫలితమది. ముస్లింలు ఆయన్ని తమ రక్షకుడిగా విశ్వసించారు. ముస్లిం–యాదవ్ వర్గాల మధ్య రాజకీయ పొత్తు సుస్థిరమయింది. మూడు దశాబ్దాలు గడిచిపోయాయి.

గంగానదిలో ఎంతో నీరు ప్రవహించింది. లాలూ ప్రసాద్ ఇప్పుడు జైలులో ఉన్నారు. ఆయన కుమారులు తమ తండ్రి రాజకీయ వారసత్వాన్ని నిలబెట్టుకోవడానికి పోరాడుతున్నారు. భారతీయ జనతా పార్టీ హిందుత్వ మౌలిక భావజాలంపై రాజీపడకుండానే మండల్ శక్తులను తనతో కలుపుకుని కొత్త రాజకీయ ప్రస్థానం చేస్తోంది. బిహార్‌లో ప్రప్రథమంగా అది నెంబర్ 1 పార్టీగా వెలుగొందుతోంది. ఉత్తర భారతావనిలో, మరీ ముఖ్యంగా హిందీ భాషా రాష్ట్రాలలో బీజేపీ సొంతంగా అధికారానికి రాని ఏకైక రాష్ట్రం బిహార్. మిగతా రాష్ట్రాలలో అది ఒక కీలక రాజకీయ శక్తిగా ఉంది. ఆ పార్టీ నాయకులే ముఖ్యమంత్రులుగా ఉన్నారు. బిహార్‌లో మాత్రం చాలా కాలంగా అది ఒక గౌణ రాజకీయ శక్తిగా మాత్రమే ఉంది. మండల్ శక్తుల మద్దతుదారుగా, సహచర పక్షంగా ఒక అప్రధాన పాత్ర పోషిస్తూ వస్తోంది. 2005 ఫిబ్రవరి ఎన్నికలలో బీజేపీకి కేవలం 10.97 శాతం ఓట్లు రావడమే గగనమై పోయింది. అయితే 2015 నాటికి ఆ పార్టీకి లభించిన ఓట్లు 24. 42 శాతానికి పెరిగాయి. 2019 సాధారణ ఎన్నికలలో బిహార్‌లో ఎన్‌డిఏ కూటమి ఎదురులేని శక్తిగా నిలిచింది. 40 లోక్‌సభా స్థానాలలో 39 ఆ కూటమికి కైవసమయ్యాయి. 243 అసెంబ్లీ సెగ్మెంట్లలో 223 పూర్తిగా ఆ కూటమి వైపే మొగ్గాయి. ఈ కాలంలో బిహార్‌లో బీజేపీ చాల వరకు జనతాదళ్ (యునైటెడ్) నేత నితీశ్ కుమార్ నాయకత్వాన్ని అనుసరించింది. మౌలిక మండల్ విప్లవం నుంచి ప్రభవించిన ఈ నాయకుడు కలహశీల జెట్టీ కాదు, హుందాగా వ్యవహరించే పెద్ద మనిషి. 2020లో ఆ పరిస్థితులు మారాయి. నితీశ్ నాయకత్వంపై బీజేపీ తన విశ్వాసాన్ని పదే పదే పునరుద్ఘాటిస్తోంది. ఎన్‌డిఏ ముఖ్యమంత్రి అభ్యర్థి ఆయనేనని స్పష్టం చేస్తోంది. అయితే అధికార సమతౌల్యతలో మార్పు వచ్చిందనేది ప్రతి ఒక్కరికీ తేటతెల్లంగా తెలుస్తూనే ఉంది. 2010 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ%--%-జనతాదళ్ (యు) కూటమి ఘన విజయం సాధించింది. లాలూప్రసాద్ అస్తవ్యస్త పాలననుంచి బిహార్‌ను విముక్తం చేస్తానని 'సుశాశన్ బాబు'గా సుప్రసిద్ధుడైన నితీశ్ కుమార్ హామీని బిహారీలు విశ్వసించారు. బీజేపీ%--%-జనతాదళ్ (యు) కూటమికి పట్టం కట్టారు. నితీశ్ తన పాలనలో ఘనమైన ఫలితాలను సాధించారు. వివేకవంతుడైన పాలకుడిగా పేరు పొందారు. అయితే ఇదంతా గతం. బీజేపీని కాదని లాలూ వైపు, లాలూను కాదని కాదని బీజేపీ వైపు మొగ్గడంతో నికార్సైన లౌకికవాదిగా, సుపరిపాలకుడుగా నితీశ్ పేరుప్రఖ్యాతులు దెబ్బ తిన్నాయి. దృఢ రాజకీయ నిర్ణయాలు తీసుకోవడంలో ఆయన విఫలమయ్యారు. సామాన్యప్రజలతో సంబంధాలను కోల్పోయారు. ఆయన నాయకత్వం బలహీనపడింది. ఒక విధంగా ఏకాకి అయిపోయారని చెప్పక తప్పదు. ఎంత మార్పు! దేశానికి నాయకత్వం వహించడంలో నరేంద్రమోదీ యోగ్యతలను సమర్థంగా సవాల్ చేసిన నాయకుడు నితీశ్ కుమార్. అయితే ఇప్పుడు అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బిహార్‌లో ఎల్లెడలా మోదీ బొమ్మలే కన్పిస్తున్నాయి. ఎన్‌డీఏ తన విజయానికి బ్రాండ్ మోదీ ఘనత పైనే పూర్తిగా ఆధారపడుతోంది. బీజేపీ%--%జనతాదళ్ (యు) సంబంధాలలో కొట్టవచ్చిన మార్పు కన్పిస్తోంది. నితీశ్ ఇప్పుడు ఒక ప్రాంతీయ నాయకుడు మాత్రమే కాగా కూటమి బిగ్‌బాస్ నరేంద్ర మోదీ! 2019 సార్వత్రిక ఎన్నికలలో బిహార్‌లో ఎన్‌డీఏకు ఓటు వేసిన వారిలో అత్యధికులు నరేంద్ర మోదీ కారణంగానే ఆ కూటమికి ఓటు వేసినట్టు చెప్పారని ఒక విశ్వసనీయ సర్వే వెల్లడించింది. బిహార్ ఓటర్లలో 64 శాతం మంది మోదీయే మళ్ళీ ప్రధానమంత్రి కావాలని కోరుకున్నారని కూడా ఆ సర్వే పేర్కొంది. అభివృద్ధి సాధకుడు, హిందుత్వ యోధుడుగానే కాకుండా ఇతర వెనుకబడిన కులాల ప్రతినిధిగా కూడా మోదీని బిహారీలు అమితంగా అభిమానిస్తున్నారు. రాష్ట్ర స్థాయి బిహారీ నాయకులు సంకుచిత కుల అస్తిత్వాలకే పరిమితం కాగా మోదీ కులాలకు అతీతంగా సకల సామాజిక వర్గాల మద్దతును పొందగలిగారు. ఫలితంగానే బిహార్‌లో బీజేపీ గణనీయంగా పుంజుకుని తిరుగులేని అగ్రగామి పార్టీగా ఆవిర్భవించింది. నరేంద్ర మోదీ ఎంత శక్తిమంతుడు అయినప్పటికీ బిహార్ ఆయన నాయకత్వ సామర్థ్యాలకు పరిమితులను విధిస్తుంది. కులాల అంక గణితం ముందు మోదీ ఆకర్షణ శక్తి నిలవదని స్పష్టంగా రుజువయింది. 2015 అసెంబ్లీ ఎన్నికలలో లాలూ ప్రసాద్ యాదవ్, నితీశ్ కుమార్, కాంగ్రెస్ పార్టీలతో కూడిన మహాఘట్‌బంధన్ ఘన విజయం సాధించడమే అందుకు నిదర్శనం. తత్కారణంగానే, నితీశ్‌కు ప్రజామద్దతు ఇప్పుడు ఎంతగా తగ్గినప్పటికీ ఆయన్ని తమ పక్షాన నిలుపుకోవడం బీజేపీకి అనివార్యమయింది. ఒకనాడు తన ప్రత్యర్థి అయిన నితీశ్‌తో కలిసి ఉమ్మడి ర్యాలీలలో పాల్గొనడం ప్రధాని మోదీకి తప్పనిసరి అయింది. అలాగే మల్ల సామాజికవర్గ నాయకుడైన ముఖేశ్ సహాని నేతృత్వంలోని వికాసీల్ ఇన్సాన్ పార్టీ లాంటి చిన్నచితకా పక్షాలతో కూడా పొత్తు పెట్టుకోవడం బీజేపీకి తప్పలేదు. ఉత్తరప్రదేశ్‌లో వలే బిహార్‌లో కూడా యాదవేతర వెనుకబడిన కులాల మద్దతును బీజేపీ కూడగట్టుకొంటోంది. సామాజిక సమీకరణాలలో పెను మార్పులకు ఇది తప్పనిసరి. సంప్రదాయక అగ్రవర్ణాల వారి మద్దతుపైనే ఆధారపడకుండా విస్తృత పరిధిలో సకల సామాజికవర్గాల మద్దతుతో ఒక కొత్త రాజకీయ సంకీర్ణాన్ని నిర్మించేందుకు బీజేపి ప్రయత్నిస్తోంది. నితీశ్ కుమార్ పదిహేనేళ్ళ పాలన పై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి స్పష్టంగా కన్పిస్తోంది. ప్రభుత్వ వ్యతిరేకత ప్రభావాన్ని సాధ్యమైనంతగా తగ్గించేందుకు 'మోదీత్వ –ప్లన్' ఏర్పాటుపై బీజేపీ ఆధారపడుతోంది. నితీశ్ కుమార్ ఎన్‌డీఏలో కొనసాగాలని బీజేపీ కోరుకుంటున్నప్పటికీ అదే సమయంలో ఆయన ప్రభుత్వానికి దూరంగా ఉండాల ని సంకల్పించింది. ఈ క్రమంలోనే ఒక ప్రమాదకరమైన రాజకీయ ఘర్షణకు తెరతీసింది. కేంద్రప్రభుత్వంలో తమ భాగస్వామి అయిన చిరాగ్ పాశ్వాన్‌ను నితీశ్ పాలనపై తీవ్ర విమర్శలు గుప్పించేందుకు ప్రోత్సహిస్తోంది. బీజేపీ వ్యూహంలో భాగంగానే నితీశ్ నాయకత్వంపై చిరాగ్ తిరుగుబాటు చేశారని పరిశీలకులు భావిస్తున్నారు.. సమర్థ పాలకుడుగా నితీశ్‌కు ఉన్న మంచిపేరు చిరాగ్ విమర్శలతో తుడిచిపెట్టుకు పోగలదని బీజేపీ ఆశిస్తోంది. అయితే అదే సమయంలో బలహీనపడ్డ బిహార్ ముఖ్యమంత్రి తమ మద్దతుపై ఆధారపడి ఉండే పరిస్థితిని కల్పిస్తోంది. రాబోయే ఐదేళ్ళు తమ స్థానాన్ని పదిలంగా కాపాడుకుంటూ అంతిమంగా బిహార్ ప్రభుత్వ సారథ్యాన్ని సాధించుకోవడమే బీజేపీ వ్యూహం. దేశంలో అత్యధిక జనాభా కలిగిన మూడో రాష్ట్రమైన బిహార్‌లో తమ సొంత ముఖ్యమంత్రి అధికారానికి రావడమే భారతీయ జనతా పార్టీ అంతిమ లక్ష్యం. తాజా కలం: మహా రాష్ట్రలో గత ఏడాది జరిగిన నాటకీయ పరిణామాలు బిహార్‌లో కూడా సంభవిం చనున్నాయా? ఉద్ధవ్ ఠాక్రే వలే నితీశ్ కూడా బీజేపీపై తిరుగుబాటు చేస్తారా? శరద్‌పవార్ వలే లాలూప్రసాద్ యాదవ్ పరిణత రాజనీతిజ్ఞుని పాత్ర పోషిస్తారా? ఈ ప్రశ్నలకు ఇప్పటికైతే సమాధానాలు లేవు. బిహార్ రాజకీయ చదరంగంలో ఎవరు ఎవరి ఆటకట్టుకు ప్రయత్నించి సఫలమవుతారనేది నిశ్చితంగా చెప్పలేము.

## ప్రజల సొమ్ము దళారిమయం
## వర్షం విలయ తాండవం

వర్షాకాలంలో వర్షం పడటం సహజం
వాగులు వంకలు పొంగి పొర్లడం సహజం
వనరులను సరిగా వినియోగించుకోకపోవడం
పట్టణీకరణ కనుగుణంగా వ్యవహరించకపోవడం
నాలాల ఏర్పాటు లో ముందుచూపు లేకపోవడం
రహదారుల వేయడంలో నాణ్యతను కోల్పోవడం
మానవజాతిలో స్వార్థం గట్టులా పేరుకోపోవడం
ఎవరికి తోచినట్టు వారు ప్రజల ధనం మింగడం
కేటాయించిన నిధుల్లో సగం సొమ్మును మింగడం
మేఘం నుండి రాలినపుడు పెద్దగున్న వడగళ్ళు
పుడమిపై చేరేలోగా సగానికి కరిగిన చందంగా
దోచేరు ప్రజల సొమ్మును కమీషన్ల పేర అందంగా
నాసిరకం పనులు చేసి ప్రజల కొంప ముంచేరు
ప్రజల సొమ్మును ఎవరికి అందినట్లు వారు దోచేరు
వారి సొమ్మును దోచి వారినే ఇబ్బందుల పెట్టేరు
దోచిన వారెల్లరునూ చలువ గదుల్లో కులికేరు
ప్రజలకు కొత్త కొత్త ఇబ్బందులను రుచి చూపేరు
మాయమాటలతో జనులను మోసగించీ
కల్లబొల్లి కబుర్లతో ప్రజల నమ్మకాన్ని దోచీ
వారిలో వారకే పెట్టెదరు పెత్తందార్లు పేచీ
అదే వారు బలపడుటకు ఉపయోగించే బూచీ
మరలా మరలా ప్రజల ముందుకు వచ్చేరు
వేల కోట్ల రూపాయలు పనులకై కేటాయించేరు
పాత గోడలకు పూత అందం చందంగా
మసిబూసి మారడానికి కాయ చేయు చందంగా
పనులకు పైపై మెరుపులు అందంగా దిద్దీ
పైకము అంతయును దొబ్బేరు నమ్మిన కొద్దీ
పాలకులు పెత్తందారులు మారేది ఎప్పుడు?
ప్రజలకు సురక్షితమైన పాలన దొరికే దెప్పుడు?
ప్రజల సొమ్ము హిమంలా కరగడం మానేవరకు
చూడాలి జనులు బంగారు ప్రజా పాలన కొరకు

**రచన:యం. తారాసింగ్,**
**జిల్లా:నాగర్ కర్నూల్.**

# 'ప్రజా గొంతుక ' కలేకూరి ప్రసాద్ '

**(నేడు మహా కవి , రచయిత , అనువాదకులు , వక్త , ఉద్యమ కారులు ' కలేకూరి ప్రసాద్ ' 58 వ జయంతి )**



1968లో కంచికచర్ల కోటేశు ఘటన జరిగనప్పుడు నాలుగు సంవత్సరాలు కలేకూరి ప్రసాద్ కు ఆ ఘటన అలజడి లో నుంచే కలేకూరి ప్రసాద్ ఒక పేను ఉప్పెనలా మారాడు అంటారు స్థానికులు. నిత్యం రగిలే మంట,కారంచేడు , చుండూరు ,పదిరికుప్పం , నీరుకోండ,గోకరాజు పల్లి ,బత్తినపాడు ,లక్ష్మింపేట ఘటనకు స్పందిచి అనేక పాటలు , కవితలు రూపొందించి , స్వయంగా ఉద్యమంలో మమేకమైవాడు. కారంచేడు ఒగ్గు కథ కలేకూరి నుంచి జాలువారినదే. 1985 లో ప్రకాశం జిల్లా 'టంగుటూరు'లో ఇందిర హత్యనుంచి వచ్చిన పాట ' కర్మభూమిలో పూసిన ఓ పువ్వా విరిసి విరియని ఓ చిరునవ్వా ' పాట అప్పుడు రసిందే . దానిని తర్వాత శ్రీరాములయ్య సినిమాలో ఉపయోగించుకున్నారు. అదే సినిమాలో ' భూమికి పచ్చాని రంగేసినట్టో అమ్మలాలో ' పాట కూడా. జయం మనదేరా లో చిన్నిచిన్ని ఆశలన్నీ పాట , బహుజన ఉద్యమాలకు అనేక పాటలు రాసి ఉద్యమాలను ఉదృతంచేసారు. 'కుమిలిపోయిన నలిగిపోయిన చుండూరు గుండెల గాయం 'పాట చుండూరు ఉద్యమానికి వెన్ను ధనై నిలిచింది. దళిత మ్యానిఫెస్టో లాంటి కవిత .'పిడికెడు ఆత్మగౌరవం 'కోసం రాసాడు. దళిత సాహిత్యం , దళిత కిరణాలు,దళిత ఉద్యమం – దళిత సాహిత్యోద్యమం ,ఆంధ్రప్రదేశ్ దళితులు లాంటి పుస్తకాలు కలేకూరి ప్రసాద్ రాసారు. అనేక అనువాదాలు చేసారు మహాశ్వేతాదేవి ' రుదాలి' , ఛోళీకే పీచే,'పాలతల్లి. అరుంధతీ రాయ్ ' ఊహలు సైతం అంతమయ్యే వేళ',స్వామిధర్మతీర్థ ' హిందూ సామ్రాజ్య వాద చరిత్ర'. ప్రిము లెవి ' ఖైదీ నెం 174517',బషీర్ కథలు ,కిశోరు శాంతబాయి కాళే ఆత్మకథ 'ఎదురిత'చేగువేరా రచన , ఏ.జి.నూరాని ' ఇస్లాం – జిహాద్'. బోపాల్ డాక్యుమెంట్ ,గెయిల్ అంవతే ' మహాత్మా జ్యోతిరావు పూలే'లాంటి అనేక పుస్తకాలు అనువాదం చేసారు. పాబ్లో నెరుడా , నామ్ దేవో ధసాల్, డేవిడ్ దియెూవ్, శరణ్ కుమార్ లింబాలే,దయాపవర్ ,ఎల్.ఎస్.రోకాడే, ఖలీల్ జిబ్రాన్ , గూగివా ధియాంగో జాతీయ ,అంతర్జాతీయ కవులు దాక అందరిని తెలుగు సాహిత్యం లోకానికి కవిత్వం ద్వారా పరిచయం చేసారు . అసలు కన్నా అనువాద మే బాగుంది అనేవారు ఉన్నారు. అనేక అంతర్జాతీయ అంశాలపై వివిధ పత్రికలలో వ్యాసాలు , రాసారు. ఉద్యమం సంబంధించిన దాదాపు నాలుగు వందల పాటలు రాసాడు అంటారు మిత్రులు. కలేకూరి ప్రసాద్ సాహిత్యం కోసం తన పేర్లు

శబరి , సంఘమిత్ర , యువక , కోటేశు ,కవన పేర్లతో రాసాడు. ఇటూ , కవిత్వం , అనువాదం , పాటలు , గొప్ప వక్త , ఉద్యమాన్ని స్వయంగా నిర్మించడం కలేకూరి ప్రసాద్ లో అనేక కోణాలు ఉన్నాయి. 1994 లో బహుజన సమాజ్ పార్టీ నుంచి నందిగామ నియోజకవర్గ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసారు. ఆంధ్రభూమి లో సబ్ ఎడిటర్ గా కొంత కాలం చేసారు. కంచికచర్ల ప్రాంతంలో అనేక ఉద్యమంలో క్రియాశీలక పాత్ర వహించాడు. ఏదైనా కలేకూరి ప్రసాద్ జీవితం మొత్తం ఉద్యమం – సాహిత్యం కొరకే జీవించాడు. తెలుగు రాష్ట్రం మొత్తం కలేకూరి అభిమానులు ఉన్నారు. కలేకూరి ప్రసాద్ పాట కర్మభూమిలో పూసిన పాట ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం పాఠ్యాంశంగా చేర్చారు. ఎవరిని తక్కువగా చులకనగా చూడకపోవడం కలేకూరి ప్రసాద్ వ్యక్తిత్వం . డబ్బులపై మోజు లేనోడు, పూరిగూడిశో , మిద్దెల్లో ఒకేలా బతికాడు ఎప్పుడు జనంలోనే బతికాడు. జనంకోసమే బతికాడు . నిరంతరం దళిత సమాజం మార్పుకోసం , రాజ్యాధికారం కోసమే రచనలు చేసాడు. ఉవ్వెత్తున ఎగిసిపడే అలల కెరటంలాగా తన మాట దారాళంగా ఉంటుంది. అతను మాట్లాడుతుంటే సభలో అలజడులు పుట్టాల్సిందే. కలేకూరి ప్రసాద్ 50 వ పుట్టినరోజు ఒంగోలు లో ఘనంగా జరిగింది. అప్పటికే కలేకూరి ప్రసాద్ ఆరోగ్యం సరిగ్గా లేదు. జీవితం లో ఎబై సంవత్సరాల బతుకులో దాదాపుగా 35 సంవత్సరాలు ఉద్యమం కోసమే పనిచేసాడు. అనేక అవమానాలు , అనేక అటుపోట్లు , ఎదుర్కొని దళిత ఉద్యమంకోసం నిరంతరం పెనుగులాటలాడిన ఊపిరి 2013 మే 17 న ఆగిపోయింది. తెలుగు ఉద్యమ లోకం , సాహిత్య లోకం మొత్తం కన్నీరై ఆత్మీయ గుర్తులను గుర్తుచేసుకుంటున్నారు .తెలుగు రాష్ట్రాల్లో అనేక ప్రాంతాల్లో, మరియు యూనివర్సిటీ లో కలేకూరి ప్రసాద్ వర్ధంతులు , జయంతులు జరుగుతున్నారు. కవులు మరణించరు ఎప్పుడూ ప్రజల్లో పుడుతునే వుంటారు అనటానికి సాక్ష్యం కలేకూరి ప్రసాద్ జీవితం మాత్రమే.


**తంగిరాల .సోని**
**96 766 09 234**

## ఆదుకున్న తెలంగాణ ప్రభుత్వం



**బాలాపూర్, ప్రజాపాలన :** బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ లోని సి పి ఎన్ ఆర్ లేఅవుట్ 15,,డివిజన్లో ముంపుకు గురైన వారికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఔదార్యంతో ముంపునకు గురైన ప్రతి కుటుంబానికి 10,000/- రూ అందజేసిన తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి, డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్ , కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి, బాలాపూర్ ఎమ్మార్వో శ్రీనివాసరెడ్డి, మరియు పలు డివిజన్ల కార్పొరేటర్లు తదితర కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## కెసిఆర్ ఆదుకున్న కన్నీటి మలుపు



**బాలాపూర్, ప్రజాపాలన :** బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 28 వ డివిజన్ పరిధిలోని లిబ్రా ఎన్క్లేవ్లో భారీ వర్షాల కారణంగా ముంపుకు గురైన 62 కుటుంబాలకి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సిఎం కెసిఆర్ గారి ఔదార్యంతో మంత్రి సబితా ఇంద్రా రెడ్డి గారి చేతుల మీదుగా ముంపుకు గురైన కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి 10 000/- రూపాయల చొప్పున అందజేశారు. మంత్రి మాట్లాడుతూ.... ముంపునకు గురైన ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటామని మంత్రి తెలిపారు. ఈ వరద వల్ల ఎంతమంది ఎలా బాధ పడ్డారు బాధ అనిపిస్తోందని మంత్రి కొనియాడారు. తొందర్లోనే శాశ్వత పరిష్కారం చేస్తాం. బాలాపూర్ డివిజన్ లో మొత్తం కుంటలు చెరువులు 42 కుంటలు ఉన్నాయి ఈ గొలుసుకట్టు చెరువులు కావున ఎక్కడ ఎక్కడ ట్రంక్ లైన్ వేయడం జరుగుతుంది ప్లానింగ్ చేస్తున్నాము ఇంతకీ ఎక్కువ వర్షం వచ్చినా ఎలాంటి ఇబ్బంది గురి కాకుండా శాశ్వత పరిష్కారం గురించి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డిగారు స్థానిక కార్పొరేటర్ సుర్ణగంటి అర్జున్, కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి మున్సి పల్ అధికారులు, ఇతర కార్పోరేటర్లు తదితరులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## వరద వచ్చి ముంచెత్తింది కెసిఆర్ సహాయంతో వెలుగు వచ్చింది



**బాలాపూర్, ప్రజాపాలన :** బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 01 డివిజన్ నవయుగ కాలనీలో, సీతా హెూమ్స్, సాయి బాలాజీ నగర్ 160 కుటుంబాలకు ముంపుకు గురైన బాధితులందరికీ ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ గారి ఔదార్యంతో మంత్రి సబితాఇంద్ర రెడ్డి గారి చేతుల మీదుగా ప్రతి కుటుంబానికి పది వేల రూపాయల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి, మరియు స్థానిక కార్పొరేటర్ పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ కృష్ణ మోహన్ రెడ్డి, డి ఇ అశోక్ రెడ్డి, మేనేజర్ శ్రీధర్ రెడ్డి, టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్ద బావి ఆనంద్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామిడి రామ్ రెడ్డి, భీమిడి సప్న జంగారెడ్డి, పెద్దబ్బాయి సుదర్శన్ రెడ్డి, మరియు కార్పోరేటర్లు కాలనీవాసులు టిఆర్ఎస్ అభిమానులు నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ముంపు బాధితులకు నగదు



**బాలాపూర్, ప్రజాపాలన :** బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అల్మాస్ గ్రామంలోని 3వ, 4వ డివిజన్లలో స్థానిక కార్పొరేటర్లు ఆధ్వర్యంలో రామిడి మల్లారెడ్డి నగర్,జంగారెడ్డి నగర్, రామిడి భూమ్ రెడ్డి నగర్ భారీ వర్షాల కారణంగా ముంపునకు గురైన 4వ డివిజన్ లో120 కుటుంబాలకి 3వలో 102 కుటుంబాలకి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించిన నిధులను తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి చేతుల మీదుగా ప్రతి కుటుంబానికి 10 ,000/- రూపాయల చొప్పున అందజేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ చిగురింత పారిజాత నరసింహ్మారెడ్డి, కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డి , స్థానిక కార్పొరేటర్ మాధురి వీరకరుణ రెడ్డి, సంరెడీ స్వప్న వెంకటరెడ్డి పార్టి అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, ఉపాధ్యక్షుడు తుఫాన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా స్టోర్స్ కన్వీనర్ రామిడి శూరకర్ణ రెడ్డి ,కార్పోరేటర్లు నేను టీఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు ఆర్థిక చేయూత

### చేవెళ్ళ ఎంపి జి.రంజిత్ రెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22 ( ప్రజాపాలన ) :** వరద బాధితులను ఆదుకొనుటకు ఎప్పటికీ ముందు వరుసలో ఉంటానని చేవెళ్ళ ఎంపి జి.రంజిత్ రెడ్డి వరద బాధితులకు భరోసా కల్పించారు. శుక్రవారం ముఖ్యమంత్రి సహాయ నిధికి చెక్కులను ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ..తెలంగాణ పౌల్ట్రీ బ్రీడర్స్ అసోసియేషన్ తరుపున సంఘము రాష్ట్ర అధ్యక్షుడు చేవెళ్ళ ఎం.పి డాక్టర్ రంజిత్ రెడ్డి కోటి రూపాయల చెక్కును అందజేసి దాతృత్వాన్ని చాటుకున్నారు. తెలంగాణ పౌల్ట్రీ పెడరేషన్ తరుపున రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రబెల్లి ప్రదీప్ రావు కోటి రూపాయలు, స్నేహ పౌల్ట్రీ ఫార్మ్ ప్రైవేటు లిమిటెడ్ సంస్థ తరుపున మేనేజింగ్ డైరెక్టర్ రాం రెడ్డి కోటి రూపాయలు, జిఎంఆర్ ఏయిర్ పోర్ట్ సంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రసన్న రెండు కోట్ల యాభై లక్షలు(2.5%షతీ%) వీరితో పాటు తెలంగాణ పౌల్ట్రీ బ్రీడర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రమేష్ బాబు, ఉపాధ్యక్షులు హర్ష ,పౌల్ట్రీ పెడరేషన్ ,ప్రధాన కార్యదర్శి



మోహన్ రెడ్డి, స్నేహ ఫర్మ్సంస్థ వరుణ్‌రెడ్డి పాల్గొన్నారు.

## వరద బాధితులను ఆదుకుంటాం : డిప్యూటీ మేయర్



**మేడిపల్లి, అక్టోబర్ 23 (ప్రజాపా లన) :** వరద బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటామని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ నగర డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్ తెలిపారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని లోతట్టు ప్రాంతాలనీ జలమయమయ్యాయి. ఈ మేరకు వరద బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రేషన్ కిట్లు మరియు 10వేల నగదును కార్పొరేషన్ పరిధిలోని 17వ డివిజన్లో డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్ వరద బాధితులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్ మాట్లాడుతూ వరద బాధితులను అన్ని విధాలుగా ఆదుకోవడ మే కాకుండా వారికి పూర్తి సహాయ సహకా రాలు అందిస్తామని తెలిపారు.

## అంగవైకల్యం ఉన్న వారికి డబుల్ బెడ్ రూం ఇల్లు ఇవ్వాలి

### బివిహెచ్ పిఎస్ సమితి జిల్లా అధ్యక్షుడు కావలి నర్సిములు



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22 (ప్రజాపాలన) :** రాష్ట్ర ప్రభుత్వం అంగ వైకల్యం గల ప్రతి ఒక్కరకి డబుల్ బెడ్ రూం ఇల్లు మంజూరు చేయాలని బివిహెచ్ పిఎస్ (భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు కావలి నర్సిములు డిమాండ్ చేశాడు. శుక్రవారం ప్రజాపాలనతో మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు ఆసరా పెన్షన్ లు ఇస్తున్నట్లే ప్రతి వికలాంగునికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గత 2 సంవత్సరాల నుండి, కొత్త పెన్షన్ లు మంజూరు చెయ్యడంలో తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని ఆరోపించారు. అలాగే వికలాంగులకు 5 శాతం రిజర్వేషన్లు కల్పించడం వలన కేవలం 5 గురికి మాత్రమే లబ్ది చేకూరుతుందని తెలిపారు. వికలాంగుల రిజర్వేషన్ల కోటా పెంచాలని డిమాండ్ చేశారు. గవర్నర్ కోటాలో ఖాళీ కానున్న ఎంఎల్సీ స్థానంలో వికలాంగులకు అవకాశం కల్పించాలని కోరారు. మహిళా శిశు సంక్షేమ శాఖ నుంచి వికలాంగుల సంక్షేమ శాఖను వేరు చేసి ప్రత్యేక శాఖగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. బ్యాంకులతో సంబంధం లేకుండా వికలాంగులకు రుణాలు మంజూరు చెయ్యాలని విజ్ఞప్తి చేశారు. అకాల భారీ వర్షాలతో పంట పొలాలన్నీ తీవ్రంగా నష్టమయ్యాయని అన్నారు. సంబంధిత వ్యవసాయాధికారులు గ్రామాలకు వచ్చి వర్షం కారణంగా నష్టపోయిన పంట పొలాలను పరిశీలించి నివేదికలను రాష్ట్ర ప్రభుత్వానికి పంపాలని కోరారు.

## రవాణా శాఖ మంత్రిని కలిసిన మండల నాయకులు



**అశ్వరావుపేట, ప్రజా పాలన :** శుక్రవారం మండలం లో సమస్యలపై మంత్రి పువ్వాడ ను మరియు ఎంపీ నామా నాగేశ్వరరావు గారిని కలిసిన మండల నాయకులు బిర్రం వెంకటేశ్వరరావు నియోజకవర్గ యువజన నాయకులు మోటూరి మోహన్ ఆరేపల్లి వెంకటేష్ గౌడ్ (గోవింద్) మాజీ ఎమ్మెల్యే తాటి పూర్తి స్థాయిలో ఆరోగ్యం కోలుకున్న తర్వాత అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధి పై పూర్తి స్థాయిలో దృష్టి సారిస్తామని మంత్రి పువ్వాడ ఎంపీ నామా తెలిపారు. అశ్వారావుపేట నియోజకవర్గ పార్టీ ఇంఛార్జి తాటి వెంకటేశ్వర్లు ఆదేశాలు మేరకు. పట్టభద్రుల ఓటర్ నమోదు కార్యక్రమాన్ని వివరించిన మండల నాయకులు.వారిని అభినందించిన మంత్రి మరియు అశ్వారావుపేట మండలంలో పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. మంత్రి మరియు ఎంపీ స్పందిస్తూ ఇక అశ్వారావు పేట నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టి నిధులు కేటాయిస్తామని ఇరువురు తెలిపారు.తాటి వెంకటేశ్వర్లు ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు ఇదే క్రమంలో టిఆర్ఎస్ మండల నాయకులు బిర్రం మాట్లాడుతూ అశ్వారావుపేట లో నూతనంగా నూతనంగా నిర్మించబడిన ఎంపీడీవో కార్యాలయాన్ని ప్రారంభించాలని తెలియజేయగా తాటి వెంకటేశ్వర్లు ఆరోగ్యం కుదుటపడిన తర్వాత తప్పనిసరిగా ఎంపీడీవో కార్యాలయం ప్రారంభించు కుందామని మంత్రి పువ్వాడ ఎంపీ తెలియజేశారు

## రవాణా శాఖ మంత్రిని కలిసిన మండల నాయకులు



**అశ్వరావుపేట, ప్రజా పాలన :** శుక్రవారం మండలం లో సమస్యలపై మంత్రి పువ్వాడ ను మరియు ఎంపీ నామా నాగేశ్వరరావు గారిని కలిసిన మండల నాయకులు బిర్రం వెంకటేశ్వరరావు నియోజకవర్గ యువజన నాయకులు మోటూరి మోహన్ ఆరేపల్లి వెంకటేష్ గౌడ్ (గోవింద్) మాజీ ఎమ్మెల్యే తాటి పూర్తి స్థాయిలో ఆరోగ్యం కోలుకున్న తర్వాత అశ్వారావుపేట నియోజకవర్గ అభివృద్ధి పై పూర్తి స్థాయిలో దృష్టి సారిస్తామని మంత్రి పువ్వాడ ఎంపీ నామా తెలిపారు. అశ్వారావు పేట నియోజకవర్గ పార్టీ ఇంఛార్జి తాటి వెంకటేశ్వర్లు ఆదేశాలు మేరకు. పట్టభద్రుల ఓటర్ నమోదు కార్యక్రమాన్ని వివరించిన మండల నాయకులు.వారిని అభినందించిన మంత్రి అశ్వారావుపేట మండలంలో పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. మంత్రి మరియు ఎంపీ స్పందిస్తూ ఇక అశ్వారావుపేట నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి పెట్టి నిధులు కేటాయిస్తామని ఇరువురు తెలిపారు.తాటి వెంకటేశ్వర్లు ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు ఇదే క్రమం లో టిఆర్ఎస్ మండల నాయకులు బిర్రం మాట్లాడుతూ అశ్వారావుపేట లో నూతనంగా నూతనంగా నిర్మించబడిన ఎంపీడీవో కార్యాలయాన్ని ప్రారంభించాలని తెలియజేయగా తాటి వెంకటేశ్వర్లు ఆరోగ్యం కుదుటపడిన తర్వాత తప్పనిసరిగా ఎంపీడీవో కార్యాలయం ప్రారంభించు కుందామని మంత్రి పువ్వాడ ఎంపీ తెలియజేశారు

## బాధితులకు ఆర్థిక సహాయం ఎంతగానో ఆకట్టుకుంది



**బాలాపూర్, ప్రజాపాలన :** మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సిఎం కెసిఆర్ స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి వర్యులు సబితా ఇంద్రారెడ్డి వరద ముంపు బాధితులకు ఆర్థిక సాయం చేస్తూ అండగా నిలిచారని మీర్పేట్ మున్సిపాలిటీ కార్పొరేషన్ 32వ డివిజన్ కార్పొరేటర్ వేముల నర్సింహ్మా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాల కారణంగా నీటమునిగి నష్టపోయిన వరద బాధితులకు ప్రతి ఇంటికి పది వేల రూపాయల చొప్పున ఇవ్వడం హర్షణీయమన్నారు. డివిజన్ పరిధిలో ఎక్కువ నష్టపోయిన వారి వివరములు ఎమ్మార్వో కు తెలియజేశామన్నారు. త్వరలోనే ఆస్తి నష్టం జరిగిన వారికి కూడా ఆర్థిక సాయం అందేలా తగు చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ వేముల నర్సింహ్మా.కాలనీలో ఇంటింటికి వెళ్లి నష్టపోయిన వరద బాధితులకు పదివేల రూపాయలను కార్పొరేటర్, అధికారుల చేతుల మీదుగా ఇవ్వడం జరిగినది. పదివేల రూపాయలు తీసుకున్న బాధితులు సీఎం కేసీఆర్. మంత్రివర్యులు సబితా ఇంద్రా రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ పండుగ



**బెల్లంపల్లి (ప్రజా పాలన) :** తాండూరు మండలం లోని గ్రామాలలో సద్దుల బతుకమ్మ సందడి ప్రారంభం అయింది బతుకమ్మ సంబరాలు గురువారం అంబరాన్నంటాయి తాండూర్ గ్రామంలోని అన్ని వీధులు పూల పరిమళం తో కనిపించింది. బతుకమ్మ ఆటపాటలతో ఆడబిడ్డలు మురిసిపోయారు పోయిరా గౌరమ్మ ...పోయిరావమ్మా అంటూ బతుకమ్మలకు ఘనంగా వీడ్కోలు పలికారు. సద్దుల బతుకమ్మ వేడుకలు పలుచోట్ల ఐదో రోజు 7వ రోజు 9వ రోజు జరుపుకోవడం ఆనవాయితీ. తాండూరు గ్రామంలోని శివాలయం వీధి గ్రంథాలయం వద్ద ఏర్పాటు చేసిన బతుకమ్మ ఆట పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. గ్రామంలోని అయ్యోరు లవడా పద్మ పెంటయ్య వారి ఆధ్వర్యంలో వీధిలో అంగరంగ వైభవంగా ఆడపడుచులు పెద్ద సంఖ్యలో బతుకమ్మ లో పాల్గొని తమ పాటలతో అందర్నీ ఆకట్టుకున్నారు అలాగే వీధి వీధి లలో బతుకమ్మ ఆటపాటలతో ఊరంతా సందడిగా మారింది పలు చోట్ల తమదైన శ్రేణి తో బతుకమ్మని అలంకరించి చిన్నాపెద్ద తేడాలులేకుండ ఆడుతూ సద్దుల బతుకమ్మ పండుగను ఘనంగా ముగించారు.

## నవరాత్రుల సందర్భంగా కుంకుమ పూజలు



**బెల్లంపల్లి (ప్రజా పాలన) :** తాండూరు మండల కేంద్రంలోని తాండూర్ శివాలయం వద్ద నవరాత్రుల సందర్భంగా శుక్రవారం రోజున ఆలయ పూజారి కుంకుమ పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా మహిళలు ఉదయాన్నే శివాలయానికి వచ్చి కుంకుమ పూజలు పాల్గొన్నారు అనంతరం శివాలయ కమిటీ వారి ఆధ్వర్యంలో భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు రేపు జరగబోయే 101 పిండి వంటకాల పూజలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కమిటీ సభ్యులు అన్నారు.

## అధిక వర్షాలతో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

**బెల్లంపల్లి (ప్రజాపాలన) :** భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు వెరబల్లి రఘునాథ్ ఆదేశానుసారం తాండూరు మండల తహసీల్దార్ కార్యాలయం ముందు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన భారీ వర్షాలతో నష్టపోయిన రైతాంగానికి ప్రతీ ఎకరానికి 25,000 రూపాయలు నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని బాజపా తాండూరు మండల కమిటీ ఆధ్వర్యంలో తాండూరు తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి తాండూరు మండల అధ్యక్షులు రామగౌని మహీధర్ గౌడ్ మాట్లాడుతూ పంట నష్టపోయిన వారికి నష్ట పరిహారం చెల్లించాలని లేని పక్షంలో బిజెపి ఆధ్వర్యంలో తీవ్ర ఆందోళనలు చేపడతామన్నారు. జిల్లా నాయకులు పెద్దబొఇన వెంకటేశ్, మండల ఉపాధ్యక్షులు కోమండ్ల శ్రీనివాస్,పుట్ట కుమార్,దూడపాక భరత్,నాయకులు రాచర్ల సురేష్,సాయి,నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## బయో టాయిలెట్స్ ప్రారంభం



**మధిర, అక్టోబర్ 23, ప్రజాపాలన :** మధిర మున్సిపాలిటీ పరిధిలో పార్కులను, బయో టాయిలెట్స్ ను ప్రారంభించిన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు ఎంపీ నామా నాగేశ్వరరావు గారు జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు గారు, కలెక్టర్ ఆర్ వి కర్ణన్ గారు, ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ గారు,విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు గారు, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతా మధు గారు, టిఆర్ఎస్ నాయకులు బొమ్మెర రామ్మూర్తి గారు, మున్సిపల్ చైర్మన్ మొండితోక లత గారు, వైస్ చైర్మన్ ఎర్రమల విద్యా లత గారు, ఇంచార్జ్ కమిషనర్ సైదులు గారు, మరియు మున్సిపల్ కౌన్సిలర్ టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు.

## దేశవ్యాప్తంగా రైతన్నకు బీజేపీ వెన్నుదన్ను

### బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చిలివేరు సాంబశివరావు



**మధిర, అక్టోబర్ 23, ప్రజాపాలన :** బీజేపీ మధిర పట్టణ మరియు రూరల్ మండల కమిటీ అధ్యక్షులు పాపట్ల రమేష్ మరియు గుండా శేఖర్ రెడ్డి గార్ల ఆద్యర్యములో. అధిక వర్షాల వల్ల పంట నష్టపోయిన ప్రాంతాల్లో అధికారులు పర్యటించి పంట నష్టం అంచనా వేయాలనిబీ పంట నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 25 వేలు నష్ట పరిహారం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ.మధిర తహసీల్దార్ గార్కి మెమోరాం డం ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమములో నాయకులు మాట్లాడుతూ రాష్టం లో అధికార తెరాస పార్టీ ఓటు బ్యాంక్ రాజకీయాలుకు పాల్పడుతూ హైదరాబాద్ లో అధిక వర్షాలకు కాలనీలు మునిగిపొతే అక్కడ ప్రజలకు ఇంటికి పది వేలు రూపాయలు ఇంచినట్టుగా రాష్టం లో పంటనష్టపోయిన రైతులకు వెంటనే ఎకరాకు 25 వేల రూపాయలు నష్టపరిహారం అందించాలి. లేని పక్షంలో రైతులతో కలసి రాష్ట్ర వ్యాప్తముగా ప్రభుత్యం పై భారతీయజనతా పార్టీ ఆధ్వర్యంలో రాజీలేని పోరాటం చేయటము జరుగుతుంది అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమములో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చిలువేరు సాంబశివరావు, బీజేవైఎం జిల్లా నాయకులు రామిశెట్టి నాగేశ్వరావు, మార్సకట్ల స్వర్ణకార్, పట్టణ ప్రధాన కార్యదర్శి. రామకృష్ణ, జిల్లా నాయకులు కుంచం కృష్ణారావు, కోనా నర సింహారావు, ఖాజామియా మాధవ సాయి, గౌసుద్దీన్, కాసిన నాగభూషణం, సాయి పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కు పంపిణీ



**వలిగొండ, ప్రజాపాలన :** మండల పరిధిలోని జంగారెడ్డి పల్లి గ్రామంలో భువనగిరి శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి సహకారంతో నార్కట్ పల్లి మల్లమ్మకు మంజూరైన కళ్యాణ లక్ష్మీ చెక్కును గ్రామ సర్పంచ్ శివరాత్రి ఎల్లమ్మ రాములు లబ్ధిదారులకు శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శివరాత్రి సాయిలు,విఆర్ఏలు చెన్నయ్య,బిక్షపతి,నాయకులు శ్రీను,మలేష్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలంగాణలో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | | | |
|---|---|---|---|---|
| తల్లనారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| డి. వరప్రసాద్ | - | తెల్లాపూర్ | - | 9553999990 |
| గణేష్ | - | బాలాపూర్ | - | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటచారి | - | మందమర్రి | - | 9440868581 |
| పి. లక్ష్మీనారాయణ గౌడ్ | - | కొల్చారం | - | 9912532909 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| టి. సురేష్‌చారి | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| అన్వర్ బాషా | - | కుత్బుల్లాపూర్ | - | 7993047109 |
| కళ్యాణ్ సి.ఎం. | - | కూకట్‌పల్లి | - | 7842672389 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |


# రైతును రాజుని చేయటమే టిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం

### మధిర మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార సభలో మంత్రి అజయ్



**మధిర, అక్టోబర్ 23, ప్రజాపాలన :** రైతుని రాజుని చేయటమే టిఆర్యస్ ప్రభుత్వ లక్ష్యమని,రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎంపీ నామా నాగేశ్వరరావు, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్, కొండబాల కోటేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం మధిర మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిత్తారు నాగేశ్వరరావుతో పాటు పాలకవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వారు మాట్లాడుతూ టిఆర్యస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం రైతు బంధు,రైతు భీమా, లాంటి అనేక పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. రైతు బంధు ద్వారా రైతులకు రెండు పంటలకు 15 వేల కోట్ల రూ... ఇస్తున్నామని వారు తెలి పారు. ఈ ఈ పథకాన్నీ ఐక్యరాజ్య సమితి సైతం ప్రశంసించిందని, వారు తెలిపారు. 24 గంటల పాటు కరెంటు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దే అన్నారు.కాంగ్రెస్ పదేళ్ల పాలనలో రైతులు అనేక ఇబ్బందులు పడ్డారని వారు తెలి పారు. రైతుల కోసం కచ్చితంగా అప్పులు చేస్తామని, తెచ్చిన అప్పులతో ప్రాజెక్ట్స్ నిర్మిస్తామని, ఈ సందర్భంగా వారు తెలిపారు. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ కనుమరుగవుతుందని, ఆపార్టీ నాయకులు చేసే విమర్శలు ప్రజలు నమ్మరని, ఈ సందర్భంగా వారు తెలిపారు. ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ రాష్ట్ర కార్యదర్శి తాత మధు జిల్లా రైతు సమన్వయ సమితి నల్లమల వెంకటేశ్వరరావు డిసిసిబి జిల్లా ఉపాధ్యక్షులు దొండపాటి వెంకటేశ్వరరావు డైరెక్టర్ ఐలూరు వెంకటేశ్వర్ రెడ్డి చైర్ పర్సన్ మందితో కలత వైచైర్పర్సన్ శీలం విద్యా లత, బొమ్మెర రామ్మూర్తి మండల పట్టణ అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, దేవిశెట్టి రంగారావు, కనుమూరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# పంట నష్టపరిహారం చెల్లించాలి

### తాసిల్దార్ కు వినతి పత్రం అందజేత



**జన్నారం అక్టోబర్ 23 (ప్రజాపాలన) :** అధిక వర్షాల వల్ల పంట నష్టపోయిన ప్రాంతాలలో అధికారులు పర్యటించి పంట నష్టం అంచనా వేయాలని నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు రూపాయలు 25 వేలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు గోలి చందు మాట్లాడుతూ ముఖ్యంగా అధిక వర్షాలతో వరి పంటలకు తీవ్ర నష్టం జరిగిందని రైతులు ఎన్నో పెట్టుబడులు పెట్టి కాయకష్టం చేసి వరి పొలాలను సాగు చేస్తున్నారని వరి పొలాలు పొట్ట దశలో ఉన్నాయని కొన్ని కొన్ని వరి పొలాలు కూడా కోతలకు వచ్చా యని ఈ సమయంలో వర్షాలు పడ డంతో వరి పొలాలు తీవ్రంగా దెబ్బతి న్నాయన్నారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి పంట నష్టం వేసి రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి టౌన్ అధ్యక్షులు రాగల సూర్యం మండల ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్ ఉపాధ్యక్షులు దేవేందర్ తిరిగి నాగన్న బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కొండపల్లి మహేష్ బూరగడ్డ జగన్ పాల్గొన్నారు.

## జీవిత రక్షణకు వాహన పూజ

### ఎంపిపి కామిడి చంద్రకళ



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22 ( ప్రజాపాలన ) :** జీవిత గమనం సాఫీగా సాగటకు విజయదశమి సందర్భాన్ని పురస్కరించుకొని ఆయుధపూజ వాహన పూజ చేయడం అనాదిగా వస్తున్న ఆచారం వికారాబాద్ ఎంపిపి కామిడి చంద్రకళ తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో వాహన పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం ఉత్సవాలను పురస్కరించుకుని వాహన పూజ నిర్వహించడం జరుగుతుంది. సంవత్సరం పాటు చేసే ప్రయాణాలు సుఖంగా జరగాలని కోరుకున్నారు. దసరా ఉత్సవాలలో పూజ జరిపితే ఇంటిల్లిపాది క్షేమంగా ఉంటారని ప్రగాఢ విశ్వాసం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ నాగరాజు, కమల్ రెడ్డి కార్యదర్శులు రాములు కిషన్ రెడ్డి రామ్ రెడ్డి ఎంపీడీవో సిబ్బంది నారాయణ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

# ఆధ్యాత్మిక చింతనే జీవిత పరమార్థం

### ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22 (ప్రజాపాలన) :** ఆధ్యాత్మిక చింతనే జీవిత పరమార్థమని ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ తెలిపారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని 31వ వార్డు కౌన్సిలర్ మాలె గాయత్రీ లక్ష్మణ్ ఆధ్వర్యంలో శివరాంనగర్ లో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లడుతూ మన దేశ సంస్కృతీ సాంప్రదాయాలు ఆదర్శనీయమని గుర్తు చేశారు. ప్రతి మనిషి హృదయంలో భక్తిభావం పరవశించడంతో పండుగలను ప్రశాంతంగా జరుపుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రజలు అందరు కుటుంబ సభ్యులతో సంతోషంగా పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. కరోన విజృంభిస్తున్న ప్రస్తుత తరుణంలో ప్రతి ఒక్కరు మాస్కు ధరించి భౌతిక దూరాన్ని విధిగా పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెరాస పార్టీ పట్టణ అధ్యక్షులు దావల్ ప్రభాకర్ రెడ్డి,కౌన్సిలర్లు చిట్యాల అనంత్ రెడ్డి, కొండేటి కృష్ణ,మోముల స్వాతి రాజ్ కుమార్, కుమ్మర్పల్లి గోపాల్ ముదిరాజ్, తెరాస నాయకులు లక్ష్మణ్, మోముల రాజ్ కుమార్, ప్యాట గిరీష్ కొఠారి, కిషోర్, శ్రీనివాస్ గౌడ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు నష్టపరిహారం చెల్లించాలని తహసీల్దార్ కి వినతిపత్రం అందజేత



**వలిగొండ, ప్రజాపాలన :** ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి రైతుకు ఎకరాకి 25000 రుపాయలు చొప్పున నష్టపరిహారం చెల్లించాలని,అలాగే కరోనా వల్ల మూతపడి ఇంకా తెరుచుకోని ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు ఉపాధ్యాయులను సిబ్బందిని ఆదుకోవాలని, వారి యాజమాన్యంతో మాట్లాడి వారికి ఆర్థిక సాయం అందించాలని కోరారు.

ఈ కార్య క్రమంలో మండల అధ్యక్షులు నాగెల్లి సుధాకర్ గౌడ్,జిల్లా ఉపాధ్యక్షులు దంతూరి సత్తయ్య, సీనియర్ నాయకులు బందారపు లింగస్వామి, రాచకొండ కృష్ణ, ఉప సర్పంచి మైసోళ్ల మత్సగిరి, మంద నర్సింహ, బందారపు రాములు, బచ్చు శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు రేగూరి అమర్, దయ్యాల వెంకటేష్, ప్రదాన కార్య దర్శి వెలిమినేటి వెంకటేష్, దుర్గయ్య, మహేష్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## వలిగొండలో మరో ఇద్దరికి కరోనా పాజిటివ్

**వలిగొండ, ప్రజాపాలన :** మండలంలో మరో ఇద్దరికి కరోనా పాజిటివ్ నిర్ధారణ అయినట్లు స్థానిక వైద్యాధికారి సుమన్ కళ్యాణ్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ మండలంలోని వలిగొండ,వేములకొండ, వర్కట్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో 114మందికి ర్యాపిడ్ పరీక్షలు నిర్వహించగా అందులో ఇద్దరికి కరోనా పాజిటివ్ నిర్ధారణ అయినట్లు వారిని హోమ్ క్వారెంటైన్ చేసి వారికి కరోనా పట్ల తీసుకోవలిసిన జాగ్రత్తలపై తగు సూచనలు తెలిపారు.

## సిపిఎం-సీపీఐ ఉమ్మడి ఎమ్మెల్సీ అభ్యర్థి జయసారది రెడ్డిని గెల్పించండి



**వలిగొండ, ప్రజాపాలన :** సీపీఎం-సీపీఐ సమన్వయ కమిటీ సమావేశంలో నాయకుల పిలుపు వామపక్షాల ఉమ్మడి ఎమ్మెల్సీ అభ్యర్థి జయసారది రెడ్డి ని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వేముల మహేందర్,సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొడ సుదర్శన్ లు కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో సీపీఐ కార్యాలయంలో సీపీఎం-సీపీఐ ఉమ్మడి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేందర్, సుదర్శన్ లు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర పాలకులు ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని ప్రజా సమస్యలు పట్టించుకునే ప్రజా ప్రతినిధులు లేరన్నారు. ప్రయివేట్ కార్పొరేట్ యాజమాన్యాలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని,నేడు రాష్ట్రంలో ప్రజా సమస్యలు పట్టించుకునే నాయకుడు ఎమ్మెల్సీ గా గెలవాల్సి ఉందని అన్నారు. నిరుద్యోగాన్ని నిర్మూలిస్తామని చెప్పి నిరుద్యోగాన్ని మరింత పెంచి పోషించారని,కొత్త ఉద్యోగాలు కల్పించేది పోయి ఉన్న ఉద్యోగాలను తొలగిస్తున్నారని,అందుకే యువత సమస్యలపై పోరాటం నిర్వహించే నాయకుడు కావాలని, అలాంటి వ్యక్తి జయసారది రెడ్డి నే అని అందుకే ఆయనకు మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య,సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సిర్పంగి స్వామి,సీపీఐ సీనియర్ నాయకులు ఎలగందుల అంజయ్య,సమన్వయ కమిటీ సభ్యులు తుర్కపల్లి సురేందర్,సల్వాద్రి రవీందర్,కూర శ్రీనివాస్, సొప్పరి వెంకటేష్,ఎల్లంకి మహేష్,తదితరులు పాల్గొన్నారు.

# అన్నం పెట్టే అన్నదాతలను ఆదుకోండి


లి వికారాబాద్ మండల బీజేపీ అధ్యక్షుడు గోపాల్ రెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22 ( ప్రజాపాలన ) :** అధిక వర్షాలతో పంట పొలాలు నీట మునిగి పాడయ్యాయని వికారాబాద్ మండల బీజేపీ అధ్యక్షుడు గోపాల్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశాడు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో అన్నదాతలను ఆదుకోవాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని పులుమద్ది ఎర్రవల్లి పెండ్లి మడుగు అత్వెల్లి మదనపల్లి మైలార్ దేవరంపల్లి పీలారం పాతూరు పులుసుమామిడి పీరంపల్లి తదితర గ్రామాలలో పత్తి వరి కంది మొక్కజొన్న కూరగాయలు పూల పంటలు తడిసి నాశనమయ్యాయి అని అన్నారు. ప్రతి రైతుకు పూర్తి స్థాయిలో నష్టపరిహారం చెల్లించాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తొందని పేర్కొన్నారు. పంట నష్టపోయిన ప్రతి రైతుకు 25 వేల రూపాయల చొప్పున నష్ట పరిహారం చెల్లించాలని కోరారు. ప్రతి ఒకరికి అన్నం పెట్టే అన్నదాత నేడు అప్పుల ఊబిలో కూరుకుపోయాడన్నారు. రైతన్నలను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వానిదేనని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బిజెపి లీడర్ బసవలింగం కిసాన్ మోర్చా అధ్యక్షుడు యాదవ రెడ్డి ప్రధాన కార్యదర్శి శివరామ కృష్ణ శ్రీనివాస్ రెడ్డి అమరేందర్ రెడ్డి నవీన్ కుమార్ మహిపాల్ రెడ్డి మహిపాల్ రాములు విక్రమ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# హిమాలయాల్లో నాగార్జున!



కింగ్ నాగార్జున ప్రస్తుతం హిమాలయాల్లో ఉన్నారు. తన కొత్త చిత్రం వైల్డ్ డాగ్ షూటింగ్ కోసం నాగార్జున అక్కడకు వెళ్లారు. తాజాగా రోహ్‌తంగ్ పాస్‌లో తీసిన వీడియోను నాగార్జున ట్విటర్‌లో షేర్ చేశారు. సముద్ర మట్టానికి 3980 మీటర్ల ఎత్తులో తాము ఉన్నామని, ఇది చాలా డేంజరస్ ప్రాంతమని నాగార్జున పేర్కొన్నారు. నవంబర్ నుంచి మే వరకు ఆ ప్రదేశాన్ని మూసేస్తారని, వైల్డ్ డాగ్ షూటింగ్ ఇక్కడ ప్రస్తుతం చాలా బాగా జరుగుతోందని తెలిపారు. ఏడు నెలల తర్వాత ఇలాంటి అద్భుతమైన ప్లేస్‌కు రావడం చాలా ఆనందంగా ఉందని, 21 రోజుల్లో షూటింగ్ పూర్తి చేసుకుని తిరిగి వచ్చేస్తామని పేర్కొన్నారు. అహిషోర్ సోల్మన్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాను నిరంజన్ రెడ్డి, అన్వేష్ రెడ్డి నిర్మిస్తున్నారు. దియా మిర్జా, సయామీ ఖేర్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. నాగార్జున గైర్హాజరీలో బిగ్‌బాస్-4 వీకెండ్ కార్యక్రమాన్ని ఎవరు హోస్ట్ చేస్తారో చూడాలి.

## ప్రభాస్‌కు చిరు విషెష్



మెగాస్టార్ చిరంజీవి ఈమధ్య కాలంలో సోషల్ మీడియాలో చాలా యాక్టివ్గా ఉంటున్నాడు. ఆయన అందరికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు రెగ్యులర్గా సోషల్ మీడియాలో ఏదో ఒక విషయమై టచ్ లో ఉంటూనే ఉన్నాడు. తాజాగా ప్రభాస్ పుట్టిన రోజు సందర్భంగా చిరంజీవి శుభాకాంక్షలు తెలియజేశాడు. నీవు చేస్తున్న ప్రాజెక్టు అన్ని కూడా సూపర్ హిట్ అవ్వడంతో పాటు నీకు ఈ సంవత్సరం మరింతగా విజయాలను తెచ్చి పెట్టాలని కోరుకుంటున్నాను అంటూ చిరంజీవి ఇన్ స్టా లో ఫొటోను షేర్ చేశారు. సైరా సినిమా సమయంలో ప్రభాస్ తో కలిసి దిగిన ఫొటోను ఈ సందర్భంగా చిరు షేర్ చేశాడు. ప్రభాస్ కు ఇంకా ఎంతో మంది ప్రముఖులు కూడా పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. బాలీవుడ్ నుండి టాలీవుడ్ వరకు నటీ నటులు మరియు సాంకేతిక నిపుణులు ప్రభాస్ కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభాస్ కు చిరు పుట్టిన రోజు శుభాకాంక్షలు చాలా ప్రత్యేకంగా నిలిచాయి అనడంలో సందేహం లేదు. మెగాస్టార్ చిరంజీవి వంటి లెజెండ్రీ స్టార్ తో పుట్టిన రోజు శుభాకాంక్షలు అందుకోవడం అనేది ఎవరికి అయినా చాలా పెద్ద విషయమై. పాన్ ఇండియా సూపర్ స్టార్ అయినా కూడా ప్రభాస్ కు మెగాస్టార్ చిరంజీవి శుభాకాంక్షలు ప్రత్యేకం అని చెప్పడంలో సందేహం లేదు.

## జిమ్ లో కఠోరదీక్ష .. షాకిస్తున్న అక్కినేని కోడలు!



సమంతా అక్కినేని తాజా కఠిన వ్యాయామం వీడియో అంతర్జాలంలో హీట్ పుట్టిస్తోంది. సామ్ సోషల్ మీడియాల్లో రిలీజ్ చేసిన నిమిషాల్లోనే ఈ వీడియో జోరుగా వైరల్ అయిపోతోంది. నిరంతరం ఈ భామ ఫ్యాషన్ ఎంపికలతో పాటు ఫిట్నెస్.. ఆరోగ్యం .. ఆహారం గురించి చాలా అవగాహన కార్యక్రమాల్ని చేస్తున్న సంగతి తెలిసినదే. జిమ్ తరగతుల్ని నిర్వహిస్తోంది ఈ తరహా స్ఫూర్తి నింపే వీడియోలతో. క్షణం తీరిగ్గా ఉండడానికి ఇష్టపడని తత్వం సామ్ ది. అందుకే నిరంతరం ఏదో ఒక తపనతో జీవిస్తోంది. ఈ లాక్ డౌన్ సమయంలో సామ్ వంట పని.. రూఫ్ టాప్ పై తోటపనిపై అవగాహన పెంచుతూ చేసిన వీడియో వైరల్ అయ్యింది. తదుపరి సినిమా షూటింగ్ను తిరిగి ప్రారంభించలేదు కాబట్టి.. సమంతా అక్కినేని తన ఫిట్ నెస్ పై పూర్తి స్థాయిలో దృష్టి సారించింది. తనను తాను ఆకృతిలో ది బెస్ట్ గా ఆవిష్కరించుకునేందుకు ప్రయత్నిస్తోందట. ఇటీవల తన కఠినమైన వ్యాయామ సెషన్ల కొన్ని వీడియోలను ఇన్ స్టాగ్రామ్ లో పంచుకుంది. తాజా వీడియో చూస్తుంటే.. సామ్ తన ఇంటి వద్దనే వ్యాయామశాలలో శ్రమిస్తోందని అర్థమవుతోంది. సామ్ వీడియో ప్రధాన ఫిట్నెస్ లక్ష్యాలను యువతరానికి నిర్దేశిస్తోంది. మిడ్-వీక్ ఫిట్నెస్ స్ఫూర్తి కోసం మీకు ఇది అవసరం! లాక్డౌన్ సమయంలో యోగా.. పైలేట్స్ .. ఇతర వివిధ విషయాలలో ఫిట్ గా ఉండటానికి సామ్ తన వంతు ప్రయత్నం చేస్తోంది. ఇతరులను ఇలా ప్రయత్నించమని చెబుతోంది. సామ్ ఇంతకుముందు ఇషా క్రియ పేరుతో 48 రోజులు ప్రత్యేక సాధన చేసింది. దాని గురించి చెబుతూ.. ఈ రోజు నేను నా 48 రోజుల ఇషా క్రియా ప్రయాణాన్ని ప్రారంభించాను .. నాతో చేరాలని నేను మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాను ... ఇషా క్రియా ఆరోగ్య శ్రేయస్సును ఇస్తుంది. ఇది శక్తివంతమైనది. కష్టాన్ని భరించటానికి సాధనం .. పూర్తి సామర్థ్యంతో జీవితాన్ని గడపడానికి నిర్దేశించినది.. ఇది ఉచిత గైడెడ్ ధ్యానం .. నేను మీకు శాంతి దక్కాలని కోరుకుంటున్నాను అని వ్యాఖ్యానించింది. కెరీర్ సంగతి చూస్తే.. సామ్ తదుపరి విజయ్ సేతుపతితో కలిసి విఘ్నేష్ శివన్ కాతు వాకులా రేండు కదల్ లో నటించనుంది. ఈ చిత్రంలో నయనతార ఒక కథానాయికగా నటిస్తోంది. తదుపరి షెడ్యూల్ షూటింగ్ ఇంకా సెట్స్ పైకి వెళ్లాల్సి ఉంది.

## కష్టపడి 5 కేజీలు తగ్గిన బోల్డ్ బ్యూటీ



ఆర్ ఎక్స్ 100 సినిమాలో కాస్త బోల్డ్ గా కనిపించి నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించిన ముద్దుగుమ్మ పాయల్ రాజ్ పూత్ ఆ తర్వాత వరుసగా సినిమాలు చేస్తూ వచ్చింది. స్టార్స్ మూవీలో కాకున్నా ఒక మోస్తరు హీరోల సినిమాల్లో హీరోయిన్ గా.. ఐటెం సాంగ్స్ లో చేస్తూ వస్తున్న ఈ అమ్మడు ప్రస్తుతం సినిమాలతో పాటు వెబ్ సిరీస్ ల్లో కూడా నటిస్తోంది. ఈ లాక్ డౌన్ టైం లో ఈమె షూటింగ్ లేకపోవడంతో ఖాళీగా కూర్చుని తినడంతో బరువు పెరిగినట్లుంది. అందుకే ఈమె బరువు తగ్గే పని పెట్టుకుంది. కొన్ని రోజుల క్రితం బరువు తగ్గేందుకు ప్రయత్నిస్తున్నట్లుగా పేర్కొని ఇన్ స్టాగ్రామ్ లో షేర్ చేసిన ఈ అమ్మడు తాజాగా అన్నట్లుగానే వెయిట్ తగ్గాను అంది. అయితే తగ్గిన బరువు పూర్తి సంతృప్తి ఇవ్వకున్నా ఎంతో కొంత తగ్గాను అనే సంతృప్తి మాత్రం దక్కిందంటూ చెప్పుకొచ్చింది. 63 కేజీలు ఉన్న తాను ప్రస్తుతం 58 కేజీలకు తగ్గినట్లుగా చెప్పింది. హీరోయిన్స్ 50 నుండి 55 కేజీల వరకు ఉంటే బెటర్. వారి హైట్ ను బట్టి వెయిట్ చూసుకోవాల్సి ఉంటుంది. పాయల్ 55 కు కాస్త తక్కువ అవ్వాలని కోరుకుందట. కాని 58 వద్ద ఉండి పోయింది. ఇంకా కష్టపడి తగ్గుతుందేమో చూడాలి.

## కోవిడ్ నీ కేర్ చేయక ప్రభాస్ ఇంటిని రౌండప్ చేశారిలా




డార్లింగ్ ప్రభాస్ క్రేజు గురించి ప్రత్యేకించి చెప్పాలా? ఎక్కడో విదేశాల నుంచి వచ్చి హైదరాబాద్ లో అతడి ఇంటి ముందు నిలబడిన విదేశీయుల ఫోటోలు ఎన్నో ఇంతకుముందు వైరల్ అయ్యాయి. బాహుబలి ని కనులారా చూడాలని విచ్చేసిన అభి మానులు కోకొల్లలు. ఈరోజు ప్రభాస్ బర్త్ డే సందర్భంగా కోవిడ్ ని కూడా కేర్ చేయక ఇదిగో ఇలా ప్రభాస్ ఇంటిని రౌండప్ చేశారు. ప్రభాస్ మానియా ఏ రేంజులో ఉందో ఈ ఇన్సిడెంట్ చెబుతోంది. పాన్-ఇండియన్ స్టార్ గా అతడి స్థాయిని ఎలివేట్ చేస్తోంది ఈ ఘటన. ఇంతకుముందు రిలీజైన 'రాధే శ్యామ్' కొత్త లుక్ కి అద్భుత స్పందన వచ్చింది. ప్రభాస్ షూటింగ్ లో బిజీగా ఉన్నారు. అయినా అభిమానులు ఇదిగో ఇలా ఇంటికి వచ్చేశారు. మరోవైపు ఇరు తెలుగు రాష్ట్రాలు సహా ప్రపంచవ్యాప్తంగా ఈరోజు డార్లింగ్ అభిమానులు బర్త్ డే సంబరాలు జరుపుకున్నారు. ఆశ్చర్యకరంగా ప్రభాస్ అభిమానుల్ని చుట్టుముట్టిన డై-హార్డ్ అభిమానులలో కొంతమంది మహిళా అభిమానులు ఉన్నారు. ప్రస్తుతం ఈ ఫ్యానిజం సోషల్ మీడియా లలో వైరల్ గా మారింది. నాగ్ అశ్విన్ తో సైన్స్ ఫిక్షన్ మూవీ.. మరోవైపు ఓంరౌత్ తో ఆదిపురుష్ 3డి ప్రభాస్ ఇమేజ్ ని మరింత పెద్ద లెవల్ కి తీసుకెళతాయనడంలో ఎలాంటి సందేహం లేదు. రాధే శ్యామ్ అతడి కెరీర్ లో మరో స్పెషల్ మూవీగా నిలుస్తుందని అభిమానులు భావిస్తున్నారు.

## శర్వానంద్ 'ఆడాళ్లూ.. మీకు జోహార్లు' ముహూర్తం ఖరారు...!




టాలీవుడ్ టాలెంటెడ్ హీరో శర్వానంద్ వరుస సినిమాలను అనౌన్స్ చేస్తూ దూకుడు చూపిస్తున్నారు. కెరీర్ స్టార్టింగ్ నుండి విలక్షణమైన పాత్రలను విభిన్నమైన చిత్రాలను సెలెక్ట్ చేసుకుంటూ ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న శర్వానంద్.. తాజాగా మరో ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్ అనౌన్స్ చేశాడు. కిషోర్ తిరుమల దర్శకత్వంలో ''ఆడాళ్లూ.. మీకు జోహార్లు'' అనే సినిమాలో శర్వా నటిస్తున్నట్లు ప్రకటించారు. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్ లో సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. ఈ చిత్రాన్ని ప్రారంభించడానికి ముహూర్తం మరియు వేదిక ఖరారు చేశారు. దసరా సందర్భంగా అక్టోబర్ 25న తిరుపతిలో 'ఆడాళ్లూ.. మీకు జోహార్లు' చిత్రాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. కాగా 'ఆడాళ్లూ.. మీకు జోహార్లు' చిత్రం మహిళల గొప్పతనాన్ని వివరించే కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ అని తెలుస్తోంది. ఫ్యామిలీ ఆడియన్స్ లో శర్వానంద్ కు మంచి ఫాలోయింగ్ ను దృష్టిలో పెట్టుకొని రైట్ సబ్జెక్టు ఎంచుకున్నాడని చెప్పవచ్చు. 'నేను శైలజ' 'ఉన్నది ఒకటే జిందగీ' 'చిత్రలహరి' 'రెడ్' వంటి సినిమాలను రూపొందించిన కిషోర్ తిరుమల తొలిసారి శర్వానంద్ తో కలవబోతున్నారు. ప్రస్తుతం శర్వానంద్ 'శ్రీకారం' అనే సినిమా పూర్తి చేసే పనిలో ఉన్నాడు. కిషోర్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని 14 రీల్స్ రామ్ ఆచంట - గోపీచంద్ ఆచంట నిర్మిస్తున్నారు. అలానే తెలుగు తమిళ ద్విభాషా చిత్రంలో నటిస్తున్నాడు. ఇటీవలే అజయ్ భూపతి దర్శకత్వంలో 'మహాసముద్రం' అనే చిత్రాన్ని ప్రకటించిన శర్వా.. ఏసియన్ సోనాలి నారంగ్ సమర్పణలో ఓ సినిమా చేయనున్నాడు.

## ప్రముఖ లేడీ యాంకర్‌కి కరోనా...!



కరోనా మహమ్మారి బారిన పడకుండా ఉండటానికి ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నా ఏదొక విధంగా అటాక్ చేస్తూనే ఉంది. సాధారణ ప్రజానీకం నుంచి సినీ రాజకీయ ప్రముఖుల వరకు చాలామంది దీని బారిన పడ్డారు. టాలీవుడ్ లో కూడా అనేకమంది ప్రముఖులకు కరోనా సోకగా.. చికిత్స తీసుకొని బయటపడ్డారు. ఇటీవల కమెడియన్ సుధీర్ కు కూడా కరోనా సోకినట్లు వార్తలు వచ్చాయి. దీనిపై సుధీర్ ఎలాంటి క్లారిటీ ఇవ్వకపోవడంతో సదరు వార్తలు నిజమేనని అందరూ అనుకుంటున్నారు. ఇదే క్రమంలో తాజాగా ప్రముఖ లేడీ యాంకర్ రష్మీ గౌతమ్ కరోనా బారినట్లు తెలుస్తోంది. స్వల్ప అనారోగ్య లక్షణాలు కనిపించడంతో ఆమె కోవిడ్ టెస్ట్ చేయించుకోగా రిపోర్టులో కరోనా పాజిటివ్ అని నిర్ధారణ అయింది. ఈ విషయాన్ని రష్మీ అధికారికంగా వెల్లడించింది. ఈ నేపథ్యంలో ఈ నెల 28 వరకు ఆమె యాంకరింగ్ చేస్తున్న 'ఎక్స్ట్రా జబర్దస్త్' షూటింగ్ కార్యక్రమాలను రద్దు చేసుకుందని తెలుస్తోంది. ఒకవేళ ఆ సమయానికి కూడా రష్మీ రికవర్ అవ్వకపోతే నవంబర్ మొదటి వారంలో షూటింగ్ చేస్తారని సమాచారం. కాగా రష్మీ గౌతమ్ ఓ వైపు బుల్లి తెరపై యాంకర్ గా కొనసాగుతూనే.. వెండి తెరపై కూడా మెరిసింది. ఈ క్రమంలో తెలుగు రాష్ట్రాల్లో మంచి ఫాలోయింగ్ ఏర్పరచుకున్న రష్మీ.. ప్రస్తుతం నందు హీరోగా నటిస్తున్న 'బొమ్మ బ్లాక్ బస్టర్' సినిమాలో నటించింది. ఇటీవల రష్మీ దసరా ప్రత్యేక ఈవెంట్స్ కు సంబంధించిన షూటింగులో కరోనా సోకిందని అనుకుంటున్నారు.

# పవన్ మల్టీస్టారర్‌ను రెడీ చేస్తున్న సితార



మలయాళ హిట్ మూవీ అయ్యప్పన్ కోషియమ్ ను తెలుగులో రీమేక్ చేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నట్లుగా దాదాపు ఏడాది కాలంగా వార్తలు వస్తున్నాయి. ఆ సినిమా రీమేక్ రైట్స్ ను ఫ్యాన్సీ రేటుకు సితార ఎంటర్ టైన్ మెంట్స్ వారు తీసుకున్నారు. అప్పటి నుండి పలువురు హీరోలతో సితార వారు చర్చలు జరుపుతూ వచ్చారు. ఒక వైపు స్క్రిప్ట్ వర్క్ చేయిస్తూనే మరో వైపు హీరోల కోసం చర్చలు జరిపారు. బాలకృష్ణ.. రవితేజలతో పాటు పలువురు స్టార్ హీరోలతో సీనియర్ హీరోలతో చర్చలు జరిపారు. చివరకు పవన్ వద్దకు వచ్చి ఈ రీమేక్ ఆగింది. త్రివిక్రమ్ మరియు కొందరు రచయితలు స్క్రిప్ట్ కు పదును పెట్టడంతో పాటు పవన్ ను ఒప్పించే ప్రయత్నం చేసి సఫలం అయ్యారనే వార్తలు వస్తున్నాయి. పవన్ తో పాటు నటించేందుకు రానా గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు అంటూ ప్రచారం జరుగుతోంది. ఈ సినిమాకు సాగర్ దర్శకత్వం వహించబోతున్నట్లుగా కూడా మీడియా సర్కిల్స్ లో చర్చ జరుగుతోంది. కేవలం నెల రోజుల్లోనే ఈ సినిమాను పూర్తి చేసేలా ప్లాన్ చేస్తున్నారట. పవన్ మరియు రానాలు అధికారికంగా ఓకే చెప్తే దసరాకు ఈ రీమేక్ కు సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. పవన్ ఇప్పటికే చాలా సినిమాలు కమిట్ అయ్యి ఉన్నాడు. వాటితో పాటు ఈ సినిమా కూడా పట్టాలెక్కే అవకాశం ఉంది. ఈమధ్య కాలంలో పలు మలయాళ సినిమాలు తెలుగులో రీమేక్ అవుతున్నాయి. అదే దారిలో ఈ సినిమా కూడా రీమేక్ కు రెడీ అయ్యింది. అతి త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని మీడియా సర్కిల్స్ లో ప్రచారం జరుగుతోంది.

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989